
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 08, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




# కార్యదర్శి.. కాంట్రాక్టర్ అవతారం?

**రూ. 4,20,000 డ్రా చేసుకున్నట్లు కార్యదర్శి వెల్లడి**

గ్రామపంచాయతీ కార్యదర్శి అనేది ఉద్యోగమా లేక కాంట్రాక్టర్ అవతారమా అర్థం కాకుండా ఉందని గ్రామ ప్రజలు అర్థం కాక ముక్కున వేలేసుకుంటున్నారు. మంగళవారం వార్తాపత్రికలో "గ్రామపంచాయతీ నిధులు గోల్ మాల్" శీర్షికన ప్రచురితమైన కథనానికి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. అట్టి ప్రెస్ మీట్ నందు తాను ఏ తప్పు చేయలేదని అన్ని నిబంధనల ప్రకా రం పనిచేసినట్లు చెప్పుకొచ్చారు. కానీ తాను సంబంధిత గ్రామపంచాయతీలో గతంలో ఎవరు చేయనంత అభివృద్ధి చేసి నట్టు సొంత డబ్బా కొట్టుకోవడం విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. నిబంధనల ప్రకా రం అభివృద్ధి పనులు చేపట్టి నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ లేదా సంబంధిత షాప్ యజమా నులకు బిల్లులు చెల్లింపులు చేయాలి. కానీ అందుకు విరుద్ధంగా నిబంధనలు విస్మరించి, తన కుటుంబ సభ్యుల అకౌంట్లోకి డబ్బులు బదిలీ చేయడం వెనుక ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :**

**ఎంబీల ముసుగులో డబ్బుల డ్రా....**

**బిల్లులన్ని సక్రమమే.. మరి డబ్బులు కుటుంబ సభ్యుల ఖాతాలోకి ఎలా వెళ్లాయి.?**

**పూర్తి స్థాయి విచారణకు గ్రామస్తుల డిమాండ్**


**అభివృద్ధి పేరుతో అక్రమాలు**

ఇంత జరుగుతుంటే విచారణ చేపట్టాల్సిన అధికారులు అవినీతి పంచాయతీ కార్యదర్శిని వెనకుండి నడిపిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మండల అధికారులు నిజస్వరూపం బయటకు వస్తే మండల వ్యాప్తంగా జీ.పి లలో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చే అవకాశం ఉందని భయంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి తోటి ఏకంగా ప్రెస్ మీట్ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే చివ్వెంల పంచాయతీ కార్యదర్శి వారంలో కనీసం రెండు, మూడు రోజులు కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించడం లేదని, వచ్చినప్పుడు

2 లో..




2 లో..



# మండుతున్న.. ఎండలు

**పడిపోతున్న భూగర్భ జలాలు**

**తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారుల చర్యలు**

**కొనసాగుతున్న బోర్ల మరమ్మతులు**

**నీటి సమస్యపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు**

**మంచినీటి ట్యాంకులకు మరమ్మతులు**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ భూగర్భ నీటిమట్టం పడిపోతుంది. ఏప్రిల్ మాసంలోనే ఎండలు అదురుతుండగా మే నెలలో మరింత తీవ్ర రూపం దాల్చనున్నాయి. వ్యవసాయ బావులు ఎండిపోయాయి. బోర్లలో నీటిమట్టం పడిపోతుంది. మంచినీటి ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఒకవైపు బోర్ల మరమ్మతులు జరిపిస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోర్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఫిబ్రవరి మాసంలోనే గ్రామాల్లో పనిచేయని బోర్లను అధికారులు గుర్తించారు. ప్రస్తుతము ఒక్కటొక్కటిగా మరమ్మతులు చేస్తూ వినియోగంలోకి తెస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి ట్యాంకులను మరమ్మతులు జరిపిస్తూ పైపులైన్ల లీకేజీని నివారిస్తూ, పనిచేయని విద్యుత్తు మోటార్ల మరమ్మతులు జరిపిస్తూ నీటి సమస్య నివారణపై



2వ పేజీలో..

# ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**46 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్**

**14 కోట్లతో ఐటిఐ భవనం భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి**

గరిడేపల్లి (హుజూర్నగర్), ఏప్రిల్ 7, ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని, ఐటిఐ భవన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా హుజూర్నగర్ లోని రామస్వామి గట్టు వద్ద 46 కోట్ల తో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు

# ఔట్సోర్సింగ్‌లో సైతం ఆగని అక్రమ డిప్యూటేషన్లు

**వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ డైరెక్టర్ కు చేరిన అక్రమ డిప్యూటేషన్ల గోల**

**పల్లె ప్రజానీకానికి అందని ద్రాక్షల మారుతున్న వైద్య ఆరోగ్య సేవలు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో సిబ్బంది లేక వెలవెల పోతున్న కొన్ని సబ్ సెంటర్లు**

**వైద్య ఆరోగ్యశాఖలో సుమారుగా 120 మంది సిబ్బంది డిప్యూటేషన్లే**

**రెగ్యులర్ స్థానం మెడికల్ ఆఫీసర్ కే డిప్యూటేషన్ పై కొలువులా**

**వైద్య ఆరోగ్యశాఖలో అంతుచిక్కని అంతు చిక్కని బదిలీల వ్యవహారాలు**

**రెగ్యులర్ సిబ్బందిలో 268 , అవుట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ విభాగంలో 85 ఖాళీలు**

**దశాబ్దాల తరబడి సబ్ సెంటర్లో భర్తకి నోచుకోని ఖాళీలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. నిబంధనలకు విరుద్ధంగా సిబ్బందిని డిప్యూటేషన్ల పేరిట ఇష్టారాజ్యంగా మార్చడం, ఖాళీలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం బదిలీల్లో

2లో..

## కార్యదర్శి కాంట్రాక్టర్ అవతారం.?

### మొదటి పేజీ తరువాయి..

రిజిస్టర్లు సంతకాలు పెట్టుకోవడం వెళ్లిపోవడమే జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ బాగోగుల గురించి పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, గ్రామానికి నిధులు ఖర్చు చేశానని సాకుతో ఏకంగా రూ 4.20 లక్షలు ఎలా డ్రా చేశారని అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. సంబంధిత కార్యదర్శి డ్రా చేసినటువంటి డబ్బులకు పూర్తిస్థాయిలో ఎంబిలు రికార్డ్ చేసి నిబంధనల ప్రకారం బిల్లులు పొందినట్లు బుకాయిస్తుండడం శోచనీయం. అటు ఎంబిలు రికార్డ్ చేసిన ఆయా శాఖల ఏఈలు భౌతికంగా తాను చేసిన అభివృద్ధి పనులను పర్యవేక్షించి రికార్డు చేశారా.? లేక అమ్యామ్యాలకు తలొగ్గి రికార్డు చేశారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎంపీలు చేయడానికి అంటే ముందు అగ్రిమెంట్, ఎస్టిమేషన్, స్పెసిఫికేషన్ రిపోర్ట్, గ్రామపంచాయతీ తీర్మానం, సీసీలు, ఎంబి మీద డిసెక్షన్, ఎంపీకి పాస్ ఆర్డర్ వేయాలి. ఇవేవీ లేకుండానే ఏ ఇల్లు రెండు గీతలు గీసి ఎం.బి లు చేస్తున్నారని ఇలాంటి సంఘటనలతో తెల్లతేటమవుతుంది. దీంతో ఎంపీలలో ఎంత ఉంటే అంత డబ్బులు డ్రా చేస్తున్నారు.ఏది ఏమైనా ప్పటికీ గత రెండేళ్లుగా గ్రామపంచాయతీలలో సర్పంచులు లేకపోవడం పలువురు పంచాయతీ కార్యదర్శులకు బాగా కలిసి వచ్చిందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిజాలను పంచాయతీ కార్యదర్శి స్వయంగా ఒప్పుకుంటున్నప్పటికీ ఈ పంచాయతీ కార్యదర్శి పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డీపీఓ యాదగిరి ని వివరణ కోరగా.. చివ్వెంల గ్రామపంచాయతీలో నిధులు గోల్మాల్ విషయంపై నేడు విచారణ చేస్తామన్నారు. ఎలాంటి పొరపాటు జరిగిన సంబంధిత అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేసిన పనికి డబ్బులు, బిల్లుల రూపకంగానే చెల్లించాలన్నారు.

## మండుతున్న ఎండలు...

### మొదటి పేజీ తరువాయి..

ఫోకస్ పెట్టారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 486 గ్రామాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 869 గ్రామాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 421 గ్రామాలు ఉన్నాయి. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో చేతిపంపులు, సింగిల్ ఫేజ్ మోటార్లు, పిడబ్ల్యూఎస్ మోటార్లు, పైపులైన్ల లీకేజీలు, ట్యాంకులు, నల్లా కనెక్షన్లు మరమ్మతులు చేస్తున్నారు. ఎంత మరమ్మతులు జరిపించినప్పటికీ భూగర్భ నీటిమట్టం తగ్గుతుండడంతో అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మిషన్ భగీరథ నీటి వినియోగాన్ని కూడా పెంచారు. ఎక్కడ కూడా పైపులైన్లు లీకు కాకుండా ఇవ్వాల్సిన నీరు సరఫరా చేస్తున్నారు. సీజన్ కావడంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేకంగా నీటి సరఫరా పైనే దృష్టి సారించారు. గ్రామాల్లో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకుల మరమ్మతులు చేస్తున్నారు. ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండుతున్నాయా లేదా పరిశీలిస్తున్నారు. లోపాలు ఉంటే నివారణ చర్యలు చేపడుతున్నారు.ఇది ఇలా ఉండగా విద్యుత్ వినియోగం కూడా బాగా పెరిగింది. ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారు. కూలర్లు, ఏసీల కొనుగోలు అధికమైంది. గృహాల్లో ఫ్రిజ్‌లు కూడా అధికంగా వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరిగింది. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు లోపు విద్యుత్తు ఉపయోగించుకున్న వారికి జీరో బిల్లులు వస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం విద్యుత్ వినియోగం పెరగడంతో 200 యూనిట్ల పైచిలుకు వినియోగం జరగడంతో బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతిరోజు 40 డిగ్రీల సెల్సియస్ పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. కూల్ డ్రింక్స్, జ్యూస్, మంచినీరు తాగే వారి సంఖ్య అధికమైంది. మధ్యాహ్నా సమయంలో ప్రయాణాలు చేయడం లేదు. ఎండ వేడిమికి తట్టుకోలేక చల్లటి ప్రదేశాల్లో సేద తీర్చుకుంటున్నారు. మరో రెండు నెలల పాటు ఎండలు తీవ్రంగా ఉండనున్న నేపద్యంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎండ దెబ్బ సోకకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉపాధి కూలీలు ఉదయం 11 గంటల లోపే పనులు పూర్తిచేసుకుని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండల్లో పనులు చేస్తే ఎండదెబ్బ సోకే ప్రమాదం ఉన్నందున ఉపాధి కూలీలు సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శుభకార్యాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. మండుతున్న ఎండలు శుభకార్యాలు నిర్వహించే వారికి ఇబ్బందిగానే ఉంది. శుభకార్యాలకు సంబంధించి పనులు ఉదయం, సాయంత్రం వేళల్లో పూర్తి చేసుకోవాల్సి వస్తుంది.

## ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. కేంద్రాన్ని ఆయన పరిశీలించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. టాటా అడ్వాన్స్ టెక్నాలజీ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ప్రస్తుతం 172 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ప్రధాన ఉద్దేశం నిరుద్యోగం, చదువుకున్న యువతకు వివిధ కోర్సుల లో శిక్షణ అందించి వారు సొంతంగా జీవించడానికి, ఉద్యోగం సంపాదించుకునేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు.

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి ..2,000 చొప్పున స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఓ , టాయిలెట్స్ ఇతర మోలిక సదుపాయాలను రెండు నుంచి మూడు నెలల్లో మూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు 14 కోట్ల రూపాయలతో ఐటిఐ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీనిలో ప్రాథమిక శిక్షణ అందిస్తారని, అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ శిక్షణను ఇస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఐటిఐ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణపు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. పట్టణంలోని మార్కెట్ కమిటీలు ధాన్యం కొనుగోలు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహా, మునిసిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, ప్రిన్సిపల్ శ్రీరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ బండ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి

### ఎంపీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నల్గొండ ప్రతినిధి (శాలిగౌరారం) ప్రభాతవార్త ఏప్రిల్ 07,**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శాలిగౌరారం మండలంలోని బైరవునిబండ, పెర్కకొండారం గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరవునిబండ నుంచి నక్కలపల్లి వరకు రూ.8 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, రూ.10 లక్షలతో గ్రామ సంఘ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను, పేర్కకొండారం గ్రామంలో రూ.10 లక్షల సిసి రోడ్లను, రూ.7 లక్షల ఎస్‌సి కమ్యూనిటీ హాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.4 లక్షలతో ఆధునికీకరించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించిమాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ద్వారా అమలు చేస్తున్న పనులను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అలాగే శాలిగౌరారం మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగితేనే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణాలు పూర్తిచేయాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో ఇబ్బందులు కలిగిస్తున్న చిన్న రోడ్లను డీఎంఎఫ్‌టీ నిధులతో అభివృద్ధి చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పనిముట్లు, సన్నధాన్యానికి రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు మెస్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు రెండు విడతల్లో అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు, రైతు భరోసా వంటి పథకాలు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవం సందర్భంగా ప్రజలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్య సేవలను పొందాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యం పెరుగుతుందని, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ పీడీ శేఖర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, స్థానిక సర్పంచులు నూక నాగలక్ష్మి .నరిగె యాదయ్య. ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్‌లో సైతం ఆగని అక్రమ డిప్యూటేషన్లు

### మొదటి పేజీ తరువాయి..

పారదర్శకత లేకపోవడంతో జిల్లాలో వైద్య వ్యవస్థను గందరగోళానికి గురి చేస్తున్నాయి. గ్రామీణ ప్రజలకు అందాల్సిన ప్రాథమిక ఆరోగ్య సేవలు క్రమంగా కరిగిపోతూ, వైద్య వ్యవస్థ కుప్పకూలే దిశగా సాగుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.జిల్లా వ్యాప్తంగా సుమారు 120 మంది సిబ్బంది డిప్యూటేషన్లపై కొనసాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందులో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయాల్సిన మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది కూడా పూర్తి స్థాయిలో లేని పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఒక చోట అవసరం లేకున్నా సిబ్బంది గుంపులు కూర్చోగా, మరోవైపు అత్యవసర సేవలు అందించాల్సిన పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు సిబ్బంది లేక వెలవెలబోతున్నాయి. దీంతో అవసరం ఉన్న చోట సిబ్బంది లేరు.. అవసరం లేని చోట గుంపులు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. అనేక సబ్ సెంటర్లు తాళాలు వేసినట్టే ఉండగా, కొన్ని చోట్ల పేరుకేసేవలుకొనసాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .గర్భిణీలు, శిశువులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో కూడా సమీపంలో వైద్య సదుపాయం లేక కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులవైపు పరుగులు తీస్తున్నారు. దీంతో పేద ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోంది.ఖాళీల సమస్య కూడా జిల్లాలో వైద్య సేవలను కుదేలు చేస్తోంది. రెగ్యులర్ విభాగంలోనే సుమారు 268 పోస్టులు ఖాళీగా ఉండగా, అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ విభాగాల్లో మరో 85 ఖాళీలు ఉన్నాయి. మొత్తం మీద 353కి పైగా ఖాళీలు ఉండటం వల్ల ఇప్పటికే ఉన్న సిబ్బంది పై అధిక భారం పడుతోంది. ఒకే డాక్టర్ రెండు మూడు కేంద్రాలను చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది సేవల నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తోంది.డిప్యూటేషన్ల వెనుక భారీ ఎత్తున లాబీలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు సిబ్బంది రాజకీయ, పరిపాలనా అనుబంధాలతో అనుకూల ప్రాంతాలకు డిప్యూటేషన్లు తెచ్చుకుంటుండగా, నిజంగా అవసరం ఉన్న గ్రామీణ ప్రాంతాలు ఖాళీగానే మిగిలిపోతున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బదిలీల వ్యవహారం కూడా గందరగోళంగా మారింది. ఎలాంటి స్పష్టమైన ప్రమాణాలు లేకుండా కొందరిని పదేపదే మార్చుతుండగా, మరికొందరిని ఏళ్ల తరబడి ఒకే చోట కొనసాగిస్తున్నారు. దీంతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని, పనితీరు పై ప్రతికూల ప్రభావం పడుతోంది.దశాబ్దాలుగా భర్తీ కాని సబ్ సెంటర్ల పోస్టులు వైద్య వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. భవనాలు ఉన్నా, పరికరాలు ఉన్నా, సిబ్బంది లేకపోవడంతో అవి వినియోగం లేక నిరుపయోగంగా మారుతున్నాయి. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాకు గుండాల మండలం ఓ మారుమూల ప్రాంతం. ఈ మండల పరిధిలోని మాసానిపల్లి సబ్ సెంటర్లో ఈ అక్రమాలపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేరినట్లు సమాచారం. హెల్త్ డైరెక్టర్ స్థాయిలో కూడా ఈ అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం, డిప్యూటేషన్లపై స్పష్టమైన విధానాన్ని అమలు చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది అందుబాటును నిర్ధారించడం అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# కలెక్టర్ గారూ.. జర బిల్లులు ఇప్పించరూ..!

### ఎన్నికలు పూర్తయి నెలలు గడుస్తున్నా అందని భత్యం...

### గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ బిల్లుల కోసం తప్పని తిప్పలు...

### త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని వేడుకుంటున్న ఉద్యోగులు.

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసి మూడు నెలలు దాటినా విధులు నిర్వహించిన ఉద్యోగులు, అధికారులకు బిల్లులు అందక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "కలెక్టర్ గారూ.. జర బిల్లులు ఇప్పించరూ..." అంటూ మొరపెట్టు కుంటున్నారు. ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఉద్యోగులు సమర్థంగా నిర్వహించారు. పోలింగ్, కౌంటింగ్, రవాణా, సెక్టార్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్ తదితర విధులను తూచ తప్పకుండా పూర్తిచేశారు. అయితే ప్రక్రియ పూర్తయి 90 రోజులు గడుస్తున్నా భత్యం, టీఏ, డీఏ, ఇతర ఖర్చుల బిల్లులు మాత్రం అందలేదు. ముఖ్యంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అదనపు గంటలు పనిచేసి కుటుంబానికి ఆసరా అవుతుందని భావించారు. నేటికీ నయాపైసా రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. మీకు డబ్బులు వస్తాయా అంటూ నిత్యం పక్క మండలాలు, పక్క జిల్లాల సిబ్బందికి ఫోన్లు చేసి ఆరా తీయడం పరిపాటిగా మారింది. ఎన్నికల నిర్వహణ కోసం పలువురు అధికారులు తమ జేబులోంచి ముందస్తుగా ఖర్చు చేశారు. పోలింగ్ సామగ్రి రవాణా, భోజనాలు, వాహనాల కిరాయి, తాత్కాలిక సిబ్బంది వేతనాలకు సొంత డబ్బులు వెచ్చించారు. నిధులు సకాలంలో రాకపోవడంతో అప్పులపాలయ్యామని వాపోతున్నారు. మండల స్థాయిలో ఎన్నికల ఖర్చుల బిల్లులు లక్షల్లో పేరుకుపోవడంతో మండల అధికారులు తలలు పట్టుకుంటున్నారు. సరఫరాదారులు సైతం బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. బిల్లు ఎప్పుడు ఇస్తారు అని అడిగితే పైనుంచి నిధులు రాలేదు అనే సమాధానమే వస్తోందని వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఈసారి స్టేషనరీ కొనుగోలులో కొత్త తలనొప్పి వచ్చింది. గతంలో మండల స్థాయిలోనే కొనుగోళ్లు జరిగేవి. కానీ ఈసారి ఎన్నికల విభాగంతో సంబంధం లేని ఓ జిల్లా స్థాయి అధికారి కొత్త నిబంధన తెచ్చారు. జిల్లా కేంద్రం నుంచే స్టేషనరీ సరఫరా చేస్తామన్నారు. అయితే అన్ని మండలాలకు సరిపడా పంపలేదు. దీంతో చివరి నిమిషంలో అధికారులు స్థానికంగా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వచ్చింది. కొన్ని జిల్లాల్లో అందుబాటులో ఉన్న నిధుల నుంచి ఎన్నికల నిర్వహణ ఖర్చులు పంపిణీ చేసినప్పటికీ సూర్యాపేట జిల్లాలో ఆ దిశగా కనీస ప్రయత్నాలు కూడా చేయడం లేదని సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లులు ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో ఎన్నికల విధులపై ఆసక్తి తగ్గుతోంది. గతంలో ఎప్పుడు ఎన్నికల విధులు నిర్వహించాలన్న హుషారుగా ముందుకు వచ్చిన ఉద్యోగులు, అధికారులు రానురాను ఎన్నికల విధులు అంటేనే తమకొద్దు బాబోయ్ అన్నట్లు ఉందని పలురు ఉద్యోగులు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి తక్షణమే స్పందించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అందుబాటులో ఉన్న నిధుల నుంచి ఎన్నికల బిల్లులు చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ, సరఫరాదారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.



# పశ్చిమాసియా యుద్ధ ప్రభావం..

### ధరల పెరుగుదలతో ప్రజలకు ఇబ్బందులు

### సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రభావంతో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి, గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, యుద్ధ నివారణకు కృషి చేయాల్సిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమై, దాని ప్రభావం నిత్యావసర వస్తువులపై పడుతోందని, మధ్యతరగతి మరియు పేద ప్రజల జీవనోపాధి నిర్వహించుకోవడం కష్టంగా మారిందన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల గృహిణులు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో అవాకులు, చవాకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేరళ ప్రభుత్వం విద్య, వైద్యం, పేదరిక నిర్మూలనలో విశేష కృషి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. తెలంగాణలో ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని కోరుతూ, సమస్యలు పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు నెల్లికంటి నర్సింహా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి దుర్గయ్య, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

### ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు



**కట్టంగూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త,** 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కట్టంగూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు. మార్గమధ్యంలో "మానవహారం" కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని స్లోగన్ల ద్వారా ప్రజలకు, బాటసారులకు చేరవేశారు. ఈ సందర్భంగా కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత, కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ లు మాట్లాడుతూ ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను తప్పనిసరిగా అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు ఎనుగు సైదులు, ఐతగోని సైదులుగౌడ్, ఏకుల సుజాత సైదులు, ఎరుకల శేఖర్ గౌడ్, పులకరం శ్రీను, పంచాయతీ సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, కావుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న గౌడ్, వైద్య సిబ్బంది సూపర్వైజర్ నరసింహారావు, జమున, గోశిక వరలక్ష్మి, భూదేవి, ఆశా వర్కర్లు తవిటి వెంకమ్మ, చౌగోని ధనలక్ష్మి, చెరుకు జానకి, గాజుల శ్రీదేవి, గడగోజు సుజాత, శోభ, అబ్బగోని సంతోష, రేణుక, అంతటి పద్మావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### డీఎంహెచ్ఓ మనోహర్

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ఆరోగ్యశాఖ సంయుక్తంగా మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పట్టణ వైద్యశాలలో ప్రజా ఆరోగ్య సమస్యలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్, హెచ్.ఒ.. డి డాక్టర్ సి నిర్మల, డా, శ్రీదేవి, డా విజయ్ పటేల్, డా ప్రీతిస్వరూప్, డా డి డేవిడ్ లు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య సమస్యల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వాటిని నివారించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. న్యాయ సేవా సంస్థ సహాయ న్యాయవాదులు సాయి శ్రీనివాస్, సరిత మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయవిజ్ఞా నంతో పాటు న్యాయ సహాయాన్ని అందించడంలో న్యాయ సేవ సంస్థల చట్టం ఏర్పాటై ఉన్నదని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# ప్రతి ధాన్యపు గింజకు కొనుగోలు హామీ

### మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

### - ఎమ్మెల్యే వీరేశం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07** ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు" అని స్పష్టం చేశారు రాష్ట్ర ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం.మంగళవారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ప్రారంభించి అందరిలో ఉత్సాహాన్ని నింపారు.నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం లో రైతులకు భరోసానిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీపీసీ )ప్రారంభమయ్యాయి. నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం పది కేంద్రాలను స్థానిక, నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. బ్రాహ్మణ వెల్లంల, కొండపాక గూడెం, అక్కెనపల్లి, అమ్మనబోలు, పల్లెపహాడు, బాజీగూడెం, నక్కలపల్లి, శాపల్లి, జువ్విగూడెం, తొండల్వాయి గ్రామాల్లో ఈ కేంద్రాలు ప్రారంభం కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు" అని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకు నేరుగా కొనుగోలు జరుగుతుందని, రైతులు ప్రభుత్వ కేంద్రాలనే వినియోగించుకోవాలని సూచించారు. మధ్యవర్తుల వల్ల నష్టపోయే పరిస్థితులు ఇక ఉండవని, రైతుల శ్రమకు తగిన గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య, ప్రతినిధులు, అధికారులు తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు , ఎంపీడీవో ఉమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, ఏపీఎం జెడికల్లు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సీసీలు, సంఘ బంధం సభ్యులు, వీవోఏలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

### వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త** అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఎప్రిల్ మాసంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్రిల్ మాసంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే మహనీయుల జయంతి వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా హాజరై మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. మండలాలు, గ్రామాలలో సైతం మహనీయుల జయంతోత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమయ్య తబుసం షఫీక్ అహ్మద్, ఎండి మదర్, ఎండి అబెద్ అలీ, సోమ్లా నాయక్, భాస్కర్ నాయక్, కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్, మేడి కోటేష్, కాకునూరు మహేందర్, బండార్ గోవర్ధన్, ఇటికల దేవేందర్, నాగారం శంకర్, కుతాటి సురేష్, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండ సీపీఐ జెండా..

కోదాడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :

పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం మంగళవారం శ్రీమన్నారాయణ కాలనీ, టీచర్స్ కాలనీ,ఉత్తమ్ పద్మావతి నగర్ తదితర ప్రాంతాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరల నియంత్రణలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. కార్మిక చట్టాలలో మార్పులు చేసి కార్మిక హక్కులను బలహీనపరుస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. వ్యవసాయ రంగానికి తగిన మద్దతు లేక రైతులు సంక్షోభంలో ఉన్నారని, నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రైవేట్ రంగానికి అప్పగించడం వల్ల పేద ప్రజలు నష్టపోతున్నారని, సంక్షేమ పథకాల కుదింపు ప్రజలపై భారంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై అవగాహన కల్పించారు. భవిష్యత్తు పోరాటాలకు ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె లతీఫ్ సిపిఐ నాయకులు బానోత్ గోపీనాయక్ క్రాంతి జానీ లింగయ్య బాల్ మియా తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో బడిబాట ర్యాలీ



మునగాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :

మునగాల మండలం పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలులో భాగంగా మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటం యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం పిల్లలకి అందిస్తున్న నాణ్యమైనవిద్య ,ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ బుక్స్ మధ్యాహ్న భోజనం, క్రీడా పరికరాలు, బోధనోపకరణముల ద్వారా నైపుణ్యమైన బోధన, తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. మనబడి కల్పిస్తుందని, నైపుణ్యమైన ఉపాధ్యాయుల ద్వారా బోధన కొనసాగుతుందని, ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎంఎం. సతీష్ కుమార్ దీ. విజయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు పై అవగాహన



మునగాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బరకత్ గూడెంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మిషన్ వాత్సల్య పథకం బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పారిజాతం, బాలల పరిరక్షణ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు,21 సంవత్సరం లోపుఅబ్బాయిలకు బాల్య వివాహం చేయడం బాల్య వివాహ నిషిద్ధ చట్టం 2006 ప్రకారం నేరం అని తెలియజేశారు, పిల్లలకు చిన్నతనంలో పెళ్లి తో పిల్లలు శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.బాల్య వివాహం జరగడం వలన చదువుకు దూరమై బాలల అభివృద్ధికి ఆటంకం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సల్ల గురవయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత ,అంగన్వా టీచర్లు సునీత, సుధా, షబానా, హమీద తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా నీటి తొట్టెలు

నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో పశువులు వేసవికాలంలో నీరు తాగేందుకు గాను నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల్లో వీటిని నిర్మించారు. గ్రామపంచాయతీ పాలకవర్గాలకు నీటితొట్ల నిర్వహణ బాధ్యత అప్పగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వాటి నిర్వహణ ఎవరు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయి. చెత్తతో కొన్ని నీటి తొట్లు నిండి ఉండగా మరికొన్ని నీటితోట్లు దెబ్బతిన్నాయి. మరమ్మతులు జరిపించకపోగా ఉపయోగంలోకి తీసుకు రాకపోవడంతో మరింత దెబ్బతింటున్నాయి. కొందరు చెత్తాచెదారాన్ని నీటి తొట్లలో వేస్తున్నారు. గ్రామాల్లో పశువులు నీరు తాగేందుకుగాను ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా ఉంటున్నందున వేసవి కాలంలో ఉపయోగంలోకి తెచ్చేలా చూడాలని కోరుతున్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

అనంతగిరి ఏప్రిల్ 07 ప్రభాత వార్త:



దేశ అభివృద్ధి కోసమే ప్రధాని మోడీ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని వాయిలసింగారం గ్రామంలో 162 బూత్ స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలం పెంచడం ముఖ్యమని సూచించారు.యువత రాజకీయాల్లోకి రావాలని,దేశ సేవలో భాగస్వాములు అవ్వాలని సూచించారు.ఇలాంటి బూత్ స్థాయి సమావేశాల ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. బూత్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విలువలు చిట్టిబాబు, కోదాడ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేవరశెట్టి సత్యనారాయణ,భూక్య అఖిల్, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## పక్కా భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత



నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ కు పక్కా భవనము మంజూరు కావడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హాస్టల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన చోట పక్కాభవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము తదితరులు పాల్గొన్నారు.




## నడిగూడెంలో మెగా నేత్ర చికిత్స శిబిరం

నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్, యశోద హాస్పిటల్ మలక్పేట వారి ఆధ్వర్యంలో ఈనెల 11న మెగా హెల్త్ అండ్ నేత్ర చికిత్స శిబిరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దున్న శ్రీనివాస్, నిర్వాహకులు ప్రవీణ రాజశేఖర్ తెలిపారు. శిబిరంలో అన్ని రకాల విభాగాల డాక్టర్స్ అందుబాటులో ఉంటారని బిపి, షుగర్, ఈసీజీ, 2 డి ఎకో, కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాటరాక్ట్ ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ సూర్యాపేట లైన్స్ ఆసుపత్రిలో చేయించనున్నట్లు తెలిపారు. బస్సు సౌకర్యం కూడా కల్పించినట్లు పేర్కొన్నారు. వివరాలకు నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 90109 41994 కు సంప్రదించాలన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

అనంతగిరి ఏప్రిల్ 07 ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ రూరల్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు ఒ ప్రకటన ద్వారా అన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవాలని చిరకాల కోరికను నెరవేర్చేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేసిందని,దానిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎంపిక జరుగుతుందని కానీ అధికార పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నీరు కారుస్తూ పార్టీ కార్యకర్తలను ఎంపిక చేసి ఆధోలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాజకీయాలు చేస్తూ పేదల కడుపు కొడుతున్నారని ధ్వజమెత్తారు.అనర్హులకు ఇండ్ల మంజూరు విషయంలో గ్రామ కార్యదర్శులను వివరణ కోరగా అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి ఇండ్లు మంజూరు చేయాలని,జిల్లా అధికారులు హుకుం జారీ చేశారని చెబుతున్నారు.ఇట్టి విషయంపై జిల్లా అధికారులు సమాధానం చెప్పకుండా దాటి వేస్తున్నారని ఆయన ఆగ్రహించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అన్యాయాన్ని జిల్లా కలెక్టర్కు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు అవుతున్న ఇందిరమ్మ అర్హులను ఎంపిక చెయ్యకపోతే బిజెపి పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతుందని హెచ్చరించారు.

## నాయకుల సంతాపం



నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఐద్వా నాయకురాలు కన్నెబోయిన విజయ గుండెపోటుతోమృతిచెందడంతో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు.కార్యదర్శి వర్గ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బుర్రిశ్రీరాములు ,మేదరమెట్ల వెంకటేశ్వరరావు ముత్యాలు, భద్రయ్య,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వీర బాబు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, కాసాని శీను తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆమె మృతి బాధాకరమన్నారు. అదే గ్రామానికి చెందిన రామిని భుజంగ్ రెడ్డి ఇటీవల మృతిచెందడంతో బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సాగర్ డ్యామ్ ఎస్పిఎఫ్ ఆధ్వర్యంలో 5 కె రన్

నాగార్జునసాగర్: నప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో 5 కె రన్ నిర్వహించారు. ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి.వి భాస్కరరావు ఆధ్వర్యంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడులతో కలసి ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి ఆర్ మాధవరావు ఆదేశాల మేరకు నిర్వహించిన 5 కె రన్ కార్యక్రమాన్ని జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుండి 420 గ్యాలరీ ముఖ ద్వారం



వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 ప్లాన్ లో భాగంగా వారంలో ప్రతి మంగళవారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగానే స్వచ్ భారత్, రక్త దాన శిబిరం, అనాథ పిల్లలకు, పేదవారికి దుస్తులు, ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాక సాగర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగాలకు చెందిన 33 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 7:

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి డాక్టర్ల సూచనలు పాటించాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా హాలియా పురపాలక సంఘ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా హాలియా మున్సిపాలిటీ తులసి హాస్పిటల్స్ సౌజన్యంతో 2 రన్ తులసి హాస్పిటల్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు నిర్వహించారు. తదనంతరం పోషక విలువలతో కూడిన పౌష్టికమైన ఆహారం గుడ్లు, అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని తులసి హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉండడానికి నిత్యం శ్రమిస్తున్న మున్సిపల్



కార్మికులకు మరియు సిబ్బందికి అందరికి అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం చే ఉచిత వైద్య పరీక్షలు, మెడిసిన్ అందించడం శుభపరిణామం అన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది. మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు ప్రజలు ప్రతిరోజు శారీరక వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యానికి యోగ మరియు రన్నింగ్ చాలా అవసరం అని తెలియజేస్తూ ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయిస్తూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ కే రవీందర్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ గౌడ్, నగరికంటి సైదులు, కడమంచి శ్రీను, చిట్టిపోలు కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మజహార్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్, మాలే సంతోష్ రెడ్డి, పులిమామిడి సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరిస్తాం



తుర్కపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ జేరుపోతుల కరుణాకర్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు డబ్బులు లేటుగా వస్తున్నాయని, అట్టి విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యం పై మాట్లాడి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, ఫీల్ అసిస్టెంట్ స్వాతి, పాల్గొన్నారు

## విద్యుత్ స్తంభాలు మీద పడి ఇద్దరు దుర్మరణం

గుర్రంపోడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :



ట్రాక్టర్ పై తీసుకు వెళుతున్న విద్యుత్ స్తంభాలు మీద పడి ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని ములకలపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి గ్రామానికి చెందిన బొంత సైదులు(45) ఈరటి సత్యనారాయణ( 43) ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. పోచంపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ కు చెందిన స్తంభాలు ట్రాక్టర్లో వేసుకొని వస్తుండగా ములకలపల్లి వద్దకు రాగానే ట్రాక్టర్ బోల్తాపడడంతో పనికి వెళ్తున్న సత్యనారాయణ సైదులు పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో పోచంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు సంఘటనానికి స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరోగ్య సూత్రాలపై విద్యార్థి ని లకు అవగాహన.

త్రిపురారం,ఏప్రిల్ 7. ప్రభాతవార్త:.

విద్యార్థినిలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులు చేసుకోవచ్చని మండల వైద్యాధికారి చింతమళ్ళ వనిత అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో త్రిపురారం ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు ఎదుగుతున్న వయసును దృష్టిలో పెట్టుకొని పోషక విలువలతో కూడిన బల



వర్ధకమైన పోషక పదార్థాలను తీసుకొని శారీరక ఎదుగుదలతో పాటు, రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోని రక్తహీనత బారిన పడకుండా చూసుకోవాలన్నారు. బాలికలు వైద్య పరంగా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆరోగ్యం పై ఎలాంటి అశ్రద్ధ వహించరాదన్నారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి,సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సూపర్ వై జర్ కమలమ్మ, ఏ ఎన్ ఏం లీల, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు. అంతకుముందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులు, వైద్యా రోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి రోగాల నివారణ పై అవగాహన కలిగించారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



త్రిపురారం,ఏప్రిల్ 7. ప్రభాతవార్త:.

రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం సర్పంచ్ బై రం లక్ష్మి కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో త్రిపురారం పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసంగి సీజన్ లో ఆయకట్టు ఆయకట్టే తర ప్రాంతాలలో సాగు చేసిన సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నందున రైతులు ప్రభుత్వ నిబంధనలను పాటించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి నిర్వాహకులకు సహకరించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు పారదర్శకతను పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాఫీగా కొనుగోళ్లు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల, అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, మానిటరింగ్ అధికారి కృష్ణ నాయక్, ఏవో పార్వతి చౌహన్, సీఈఓ కే. నర్సయ్య ఏ ఈ ఓ సౌమ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బై రం కృష్ణ, కసిరెడ్డి నరేష్,పద్మ తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని పెద్దదేవులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి ప త్యా నాయక్ తో కలిసి స్థానిక సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ మహమూద్ అలీ, ఉప సర్పంచ్ ఇరిగి మహేష్, ఏ ఈ ఓ భారతి, పంచాయతీ కార్యదర్శి నూనె నిరంజన్, సీఈఓ ధూళిపాల గోవర్ధన్,మాజీ ఎంపీటీసీ అంబటి రాము, అంబటి సోమయ్య, దైద రవి, కేంద్రం ఇన్చార్జి కోలా సైదులు తదితరులున్నారు.

ఐకెపి ఆధ్వర్యంలో...

.. మండలం లోని మాటూరు, డొంకతండ, కొణతాలపల్లి గ్రామాలలో ఇందిరా క్రాంతి పథం ( ఐకెపి ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు దానావత్ వెంకట్రాం నాయక్, బిచ్చు నాయక్, రఘు నాయక్,ధూపాటి సైదమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించి ఏ గ్రేడ్ ..23 89 బి గ్రేడ్.. 23 69 ల మద్దతు ధరకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, అను ముల శ్రీనివాస్ రెడ్డి, మడుపు వెంకటేశ్వర్లు, పాండు నాయక్, రవి నాయక్, జితేందర్ రెడ్డి సీసీలు బాలునాయక్, హేమ నాయక్, అన్నపూర్ణ, మహిళా సమాఖ్య నాయకులు తదితరులున్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం

**చండూరు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

చండూరులో గల గోకుల్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం చండూరు మున్సిపాలిటీ , చండూరు, గట్టుప్పల, మునుగోడు మండలాల బిజెపి కార్యకర్తలకు నిర్వహిస్తున్న "పండిట్ దీన్ దయాళ్ జీ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిలుగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నూకల నరసింహారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, ఏకాత్మా మానవతావాదం, పార్టీ చరిత్ర వికాసం సంబంధించిన విషయాలను తెలిపారు. తదుపరి కాలాంశాలలో వక్తలుగా సారంగుల అమర్నాథ్, యం జయశ్రీ, ఓ. శ్రీనివాస రెడ్డి, శశాంక్ శర్మలు భారతీయ జనతా పార్టీ



కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, అది ఒక సిద్ధాంతమని, ప్రతి కార్యకర్త పండిట్ దీన్ దయాల్ "ఏకాత్మ మానవతావాదం" "అంత్యోదయ" లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యపద్ధతి, కార్యవిస్తరణ, సోషల్ మీడియాలపట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతంలో శిక్షణ తరగతుల ప్రాముఖ్యతను వివరిస్తూ, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే బిజెపికి నిజమైన ఆస్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకూ చేరవేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని అన్నారు. వరికుప్పల గిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం, నాయకులు బొమ్మరబోయిన రాజు, మండలాల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పెంబల్ల జానయ్య, రావుల యల్లప్ప, వివిధ విభాగాల నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్‌లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం సిపిఐ పోరాటం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

సమాజంలో అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని భారత దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విప్లవకర పార్టీ కూడా సిపిఐ మాత్రమే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి తెలియజేశారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మనుషుల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం అనే తేడాతో విభజనలు చేస్తున్నారని ఇది మానవ సమాజానికి మంచిది కాదని సిపిఐ ఎప్పుడు భావిస్తుందన్నారు. సమాజంలో ప్రజల పట్ల ఉన్న వివక్షత పోవాలని మనుషులంతా



సమానమైన ఉన్నతమైన వ్యవస్థ రావాలని ఆయన పిలుపునిచ్చారు దశాబ్దాలుగా గ్రామాల్లో పట్టణాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుంది సిపిఐ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదు వేల మంది అమరవీరుల ప్రాణాలు తర్పణ ఇచ్చిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ప్రజల మధ్య ప్రజలకై పని చేసే సిపిఐ పార్టీని బలపరిచి ముందుకు నడిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుద్ధాన్ని అడ్డుపెట్టుకొని నిత్యవసర సరకుల ధరల పెంచుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వరరెడ్డి సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి. సుదర్శన్‌రెడ్డి, వల్లమల ఆంజనేయులు, మండల నాయకులు సోమ్లా నాయక్, కల్లు చరణ్‌రెడ్డి, పి. శ్రీనివాస్, పి వీరస్వామి, యాదయ్య, పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి కేఎంపి రూ.20 వేల ఆర్థిక సహాయం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

క్రీడలకు పేదరికం అడ్డుకారాదని క్రీడాకారులకు మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండలోని బీసీ గురుకుల పాఠశాలలోఇంటర్ మొదటిసంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు. కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు.



పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఆడి పథకాలను సాధించాడు. కాగా, ఈ నెల 20న బీహార్లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది. ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు క్రీడా విద్యార్థి శివకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, పి. సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూరులో ఐకెపి సెంటర్ ప్రారంభం

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 7**

మండలంలోని ఊట్కూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ను మంగళవారం మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకేపీ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి రాజశేఖర్ రెడ్డి, ఎడవల్లి వల్లబ్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం నరసింహ, గ్రామ సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ, మాజీ సర్పంచ్ విజయకుమార్ గౌడ్ ఫ్యాక్స్ డైరెక్టర్ కేశవ జానయ్య గౌడ్, బత్తిని నరేందర్, జేరిపోతుల నాగయ్య



సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డిప్యూటీ తహసీల్దార్‌ని నియమించాలి

**చండూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



గత మూడు నెలల కాలంగా చండూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పోస్టు ఖాళీ ఏర్పడిందని దీంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఖాళీ ఏర్పడిన చండూరు మండలానికి నూతనంగా డిప్యూటీ తహసిల్దారుని నియమించాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పోస్టు ఎంతో కీలకమని, ఇలాంటి కీలక పోస్టుని నెలల కొద్ది ఖాళీగా పెట్టడం సబబు కాదన్నారు. ఈ విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు ఆయన తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చండూరు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మండలంలో గల పుల్లెంల కాంగ్రెస్‌పార్టీ నాయకులు 2,25000 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కముల వెంకన్న, ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య, మాజీ ఎంపీటీసీ వడ్డగోని రాఘవేందర్, కాంగ్రెస్ మండల నాయకులు మందడి శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్, ముక్కముల శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ యుపిహెచ్‌సిగా మర్రిగూడ

**మర్రిగూడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ యుపిహెచ్‌సిగా మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపికయింది. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి చేతులమీదుగా మర్రిగూడ యుపిహెచ్‌సి డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్‌లు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయానికి డిఎంహెచ్‌ఓ సహకారం ఎంతో ఉందని, ఈ అవార్డును తమ సిబ్బందికి అంకితం చేస్తున్నామని అన్నారు. యుపిహెచ్‌సి మర్రిగూడ టీంకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్



**శాలిగౌరారం, ప్రభాతవార్త ఏప్రిల్ 07,**రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని భైరవునిబండ, శాలిగౌరారం గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో రబీ సీజన్‌లో మొత్తం 408 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించామని, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ధాన్యం సేకరణను సజావుగా కొనసాగిస్తున్నారని చెప్పారు. రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు లేదా మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని సూచిస్తూ, రైతులు నాణ్యమైన, తేమలేని ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డిఆర్డిఓ పీడీ శేఖర్ రెడ్డి, మండల అధికారులు, సర్పంచులు .నరిగే యాదయ్య. గూగిలాల శేఖర్ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా, సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త ఏప్రిల్ 07,** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు రైతులకు సులభమైన విధానాలను అందిస్తూ, దళారీ వ్యవస్థను నిర్మూలించడం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలంలోని మంగళపల్లి, మర్రూర్, టేకులగూడెం. నోముల, నెల్లిబండ, చందంపల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, సకాలంలో ధాన్యం కొనుగోలు చర్యలపై భరోసా కల్పించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దళారులను నమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకరికంటి ఏసుపాదం, సర్పంచులు సర్పంచ్ గాదరి జయమ్మ, నర్సింగ్ సరిత, నోముల కృష్ణవేణి, పొట్టబత్తుల జయమ్మ, ఆడెపు రాఘవులు, మాచర్ల చంద్రకళ, నరేందర్, మండల వ్యవసాయాధికారి జాన్ మియా, సీఈవో శీలం నాగరాజ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ఆగడాలు బహిర్గతం

### ఏళ్లుగా అధిక వసూళ్లు.. అధికారుల ఆకస్మిక తనిఖీలు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07**నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలంలో మీసేవ కేంద్రాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. మీసేవ కేంద్రాలకు వచ్చిన వినియోగదారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పలు పత్రికలలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పూర్తి విచారణ జరపడానికి జిల్లా కలెక్టరేట్ ఆదేశాల మేరకు దుర్గారావు (ఈడీఎం), ఎల్ వెంకటేశ్వర్ రావు (తహసిల్దార్), కె.వి తరుణ్ (మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్)లు సంయుక్తంగా మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా కేంద్రంలో సేవలు పొందుతున్న ప్రజల నుండి నేరుగా వివరాలు సేకరించగా, ఫిర్యాదుదారుడిని కూడా పిలిపించి విచారణ జరిపారు.గత ఎన్నో సంవత్సరాలుగా ఇదే విధంగా వినియోగదారుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడం గమనార్హం. ఆధార్ కేంద్రం ద్వారా అందించే సేవలలో కూడా ఇటువంటి ఆరోపణలే వెలుగులోకి వచ్చాయి.అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం, సరైన ఆధారాలను అప్లోడ్ చేయకపోవడం,దానివల్ల దరఖాస్తు రిజెక్ట్ అవడం,మళ్లీ మళ్లీ అదే సేవని పొందడానికి వినియోగదారులు ఇబ్బందులు పడడం వంటి విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారులు తీవ్రంగా స్పందిస్తూ, అధిక వసూళ్లు చేసిన మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సేకరించిన సమాచారం ఆధారంగా సమగ్ర నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు మాత్రమే చెల్లించాలని సూచిస్తూ, ఎక్కడైనా అధిక వసూళ్లు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీసేవ పేరుతో దందాలు కొనసాగితే సహించబోమని అధికారులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

# సుశీల పార్థివదేహం కామినేని మెడికల్ కళాశాలకు అప్పగింత

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 07,**

నకిరేకల్ మున్సిపాలిటీలోని పన్నాలగూడెంకు చెందిన కనుకుంట్ల సుశీల (70) ఆదివారం గుండె పోటుతో మృతి చెందారు. ఆమె మృతి చెందినప్ప టికీ పదిమందికి ఉపయోగపడాలని నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కుటుంబ సభ్యు లకు అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త శంకర్ రెడ్డి, కుమారులు సుధీర్ రెడ్డి, నవీన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డిలు ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం నల్లగొండ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని మెడికల్ కళాశాలకు అప్పగించారు. నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ మాట్లాడుతూ వ్యక్తి మృతి చెందిన అనంతరం నేత్రాలు కొన్ని గంటల వరకు అలానే ఉంటాయని, వాటిని మట్టిపాలు చేయకుండా దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. శరీర అవయవాలను వైద్య కళాశాలలో విద్యార్థుల ఉపయోగార్థం వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్ రావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ అశోక్ రెడ్డి, డీసీ ఎర్ర శంభులింగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, క్లబ్ కార్యదర్శి సూర్యచందర్ రావు, కోశాధికారి అండె వెంకన్న, క్లబ్ ప్రతినిధి చౌగోని శ్రీనివాస్, సిపిఎం నాయకులు బొజ్జ చిన్న వెంకులు, వంటపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### : ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**చిట్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం మద్దతు ధరను పొందాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతులకు న్యాయం చేకూరుతుందని, రైతు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని అని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమలయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# పని ఒత్తిడిలోనూ సరదా క్షణాలు..

### యువతతో కలిసి వాలీబాల్ ఆడిన ఎమ్మెల్యే



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07** ప్రజాసేవ,పలు అభివృద్ధి కార్య క్రమాలతో నిరంతరం బిజీగా ఉన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం తన పనిలోనూ సరదా క్షణాలకు ప్రాధాన్యత ఇచ్చారు. మంగళవారం మండలం లోని చిన్న తుమ్మలగూడెం గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారం భించిన అనంతరం తిరుగు ప్రయాణంలో అక్కడ వాలీబాల్ ఆడుతున్న యువకులను గమనించిన ఆయన, కాసేపు వారితో కలిసి మైదానం లోకి దిగారు. యువతతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడుతూ వారితో స్నేహ పూర్వకంగా మెలిగారు. ఈ ఘటన స్థానికంగా ఉత్సాహాన్ని రేకెత్తించగా, నాయకుడు ప్రజలతో మమేకమవుతున్న తీరు అందరి ప్రశంస లను పొందింది. ఇలాంటి చిన్న చిన్న సందర్భాలు ప్రజలతో నాయకుల అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.


**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 7 ప్రభాత వార్త.**


ఆత్మకూరు ఎం మండలంలో పల్లెపాడు గ్రామంలో బడి ఈడు పిల్లలను ప్రాథమిక పాఠశాల తో పాటు ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ సుంకరి మంజుల పరుశరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కలిగి ఉన్నాయని ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాల నడిపిస్తున్నారని మన గ్రామంలో చైతన్యంతో విద్యార్థిని విద్యార్థులు చేర్పించే బాధ్యత మన అందరి పైన ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, ఇటుకల రవీందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, ఆశా కార్యకర్త పారిజాన, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఅండ్ పిఆర్ వెబ్‌సైట్‌లో గుండాల ఎక్కడ...?

### ఏడేళ్లు గడిచినా గుర్తింపు లేని మండలం!

### అక్రిడేషన్ దరఖాస్తుల వేళ జర్నలిస్టుల్లో అయోమయం




**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గుండాల మండలం జనగామ జిల్లా నుంచి తిరిగి విలీనమై ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, అధికారిక సమాచార శాఖ (ఐఅండ్ పిఆర్) వెబ్‌సైట్‌లో ఇప్పటికీ గుండాల మండలం కనిపించకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. జిల్లాలో పరిపాలన పరంగా అన్ని విధాలుగా గుండాల మండలం కొనసాగుతుండగా, అధికారిక డిజిటల్ రికార్డుల్లో మాత్రం అది లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గతంలో జరిగిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా గుండాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలో తిరిగి విలీనం చేయబడింది. అప్పటి నుంచి స్థానిక పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు అన్నీ ఈ మండలాన్ని కేంద్రంగా చేసుకుని జరుగుతున్నాయి. అయితే, ఐఅండ్ పిఆర్ అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రం గుండాల మండలం పేరే లేకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో, అక్రిడేషన్ దరఖాస్తుల సమయం దగ్గరపడుతుండడంతో గుండాల మండలానికి చెందిన జర్నలిస్టులు తీవ్ర అయోమయంలో పడుతున్నారు. ప్రతీ ఏడాది జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియలో, తమ మండలం ఎంపిక చేసే అవకాశం లేకపోవడం వారిని ఆందోళనకు గురిచేస్తోంది. కొంతమంది ఇతర మండలాల పేర్లను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుండగా, మరికొందరు దరఖాస్తు చేయడానికే వెనుకంజ వేస్తున్నారు. స్థానిక జర్నలిస్టులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని వాపోతున్నారు. డిజిటల్ యుగంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపించడం వల్ల ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా స్థాయి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, ఐఅండ్ పిఆర్ వెబ్‌సైట్‌లో గుండాల మండలాన్ని చేర్చేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అక్రిడేషన్ దరఖాస్తుల సమయంలో అనేక మంది జర్నలిస్టులు నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే, జర్నలిస్టు సంఘాలు ఆందోళనకు దిగే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా పరిపాలనలో ఒక ముఖ్యమైన మండలం డిజిటల్ రికార్డుల్లో లేకపోవడం ప్రభుత్వం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

# వార్తా ప్రభావం

## ఎట్టకేలకు లబ్ధిదారుల ఖాతాల్లో జమైన రూ.72.27 లక్షలు..

### డాటా ఎంట్రీ ఆపరేటర్లకు దక్కిన శ్రమ ఫలితం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** నెలల తరబడి ఎదురుచూసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు చివరికి ఉపశమనం లభించింది. 17 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పారితోషికం అనే శీర్షికతో వార్త ప్రత్యేక కథనానికి ప్రభుత్వం స్పందిస్తూ ఆపరేటర్లకు చెందిన బకాయి నిధులను విడుదల చేసింది.సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 427 గ్రామపంచాయతీల, ఆరు మున్సిపాలిటీల పరిధిలో చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన రెండు లక్షల 59 వేల 921 దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలను నమోదు చేశారు. ఈ దరఖాస్తులను ప్రభుత్వ ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తే ఒక దరఖాస్తు 15 రూపాయల చొప్పున ప్రైవేటు ఆపరేటర్లు నమోదు చేస్తే ఒక దరఖాస్తుకు రూ.30 చొప్పున చెల్లింపులు జరగాల్సి ఉంది.తమ కష్టానికి ప్రతిఫలం కోసం ఏడాదిన్నరగా ఎదురు చూస్తూ డాట ఎంట్రీ ఆపరేటర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ అధికార యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడంతో వారి ఆశలు నీరుగారాయి. అయితే ఇటీవల వార్త దినపత్రికలో ప్రత్యేక కథనంతో వెలుగులోకి తెచ్చిన ఇదిగో ఇదిగో అంటూ 17 నెలలు.. సర్వే చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అందని పారితోషికం అనే వార్తకు ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది. ఈ కథనం సంచలనంగా మారడంతో అధికారులు కదిలి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేశారు.దీంతో సుమారు రూ.72.27 లక్షల నిధులు విడుదలై, సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల ఖాతాల్లో జమ చేయబడ్డాయి. అనంతరం ఈ మొత్తాలు లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరడంతో ఆపరేటర్లలో ఆనందంవెల్లివిరిసింది.పారితోషికం అందుకోవడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.ఒక వార్త.. నెలల నిర్లక్ష్యానికి చెక్ పెట్టింది. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా శక్తి మరోసారి నిరూపితమైంది. తుర్కపల్లి మండలానికి మూడు లక్షల 945 రూపాయలు, రాజపేట మండలానికి 3,62,520 రూపాయలు, ఆలేరు మండలానికి 2,58,660 రూపాయలు ,మోటా కొండూరు మండలానికి రెండు లక్షల 14వేల 50 రూపాయలు, యాదగిరిగుట్ట మండలానికి 3 లక్షల 5వేల670 రూపాయలు, భువనగిరి మండలానికి నాలుగు లక్షల 45వేల695 రూపాయలు, బొమ్మలరామ్నార మండలానికి 3 లక్షల 15వేల240 రూపాయలు ,బీబీనగర్ మండలానికి 4 లక్షల 41వేల465 రూపాయలు ,పోచంపల్లి మండలానికి మూడు లక్షల 20వేల35 రూపాయలు ,నారాయణపురం మండలానికి నాలుగు లక్షల 33వేల845 రూపాయలు ,చౌటుప్పల్ మండలానికి నాలుగు లక్షల రెండు వేల ఎనిమిది వందల పది రూపాయలు ,రామన్నపేట మండలానికి ఐదు లక్షల 12 వేల 430 రూపాయలు ,వలిగొండ మండలానికి ఐదు లక్షల 97వేల225 రూపాయలు ,ఆత్మకూరు మండలానికి రెండు లక్షల 63వేల730 రూపాయలు మోత్కూరు మండలానికి ఒక లక్ష 61 వేల 45 రూపాయలు, అడ్డగూడూరు మండలానికి రెండు లక్షల 97వేల720 రూపాయలు, గుండాల మండలానికి మూడు లక్షల 31 వేల మూడు వందల ఇరవై రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయ్యాయి .అదే భువనగిరి మున్సిపాలిటీకి 4 లక్షల 38వేల705 రూపాయలు, పోచంపల్లి మున్సిపాలిటీకి 1, లక్ష 69 వేల110 రూపాయలు ,చౌటుప్పల్ మున్సిపాలిటీకి రెండు లక్షల 4వేల870 రూపాయలు, మోత్కూరు మున్సిపాలిటీకి 1 లక్ష 61వేల 685 రూపాయలు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి 1 లక్ష 41వేల 285 రూపాయలు, ఆలేరు మున్సిపాలిటీకి ఒక లక్ష 46వేల 250 రూపాయల చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాకు 72 లక్షల ఇరవై ఏడు వేల ముప్పై రూపాయలు ఎట్టకేలకు వార్తా కథనానికి ప్రభుత్వం స్పందించి నిధులను విడుదల చేసింది.

## బడి ఈడు పిల్లలను బళ్ళో చేర్పించాలి

### :ప్రధానోపాధ్యాయులు జలజాక్షి

**రామన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బడి ఈడు పిల్లలను బళ్ళో చేర్పించాలని సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జలజాక్షి, గ్రామ ఉప సర్పంచ్ మోటి రమేష్ లు పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం, స్థానిక వార్డు సభ్యులు కొమ్ము రామస్వామిలతో కలిసి మంగళవారం ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరుగుతూ తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు ఉచిత యూనిఫారం, నోటు పుస్తకాలు, రాగి జావా అందించే సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని వారు ఈ సందర్భంగా తల్లిదండ్రులకు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెద్ద ఎత్తున పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య తో, చక్కని క్రమశిక్షణతో తరగతులు నిర్వహిస్తున్నందున పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు పుష్పవతి, నాగయ్య, అబ్దుల్ రహీం, కుమారస్వామి, సునీత తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మంజుల

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 7 ప్రభాత వార్త.



ఆత్మకూరు ఎం మండలంలో పల్లెపాడు గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఫేస్ టు కార్యక్రమంలో భాగంగా ఎన్సిడి బిపి షుగర్ క్లీనింగ్ క్యాంపును అనుభవజ్ఞులైన ప్రభుత్వ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ సుంకరి మంజుల పరిశరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బీపీ షుగర్ పరీక్షలను ఉచితంగా వినియోగించుకోవాలని ఆమె కోరా క్యాంపుల ద్వారా వైద్య శిబిరాల లో వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్ అమరావతి, ఏఎన్ఎం యముల ,ఆశ వర్కర్ పారిజాన ,ఉపసర్పంచ్ పత్తి నరేష్ ,టిఆర్ఎస్ మండల నాయకులు సుంకరి పరుశరాములు, బీరప్ప స్థానికులు

## నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం

రామన్నపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ రామన్నపేట నియోజకవర్గం సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం పలు శాఖల అధికారులకు సన్మానం చేశారు. రామన్నపేట సీ.ఐ ఎన్ వెంకటేశ్వర్లు కు, స్థానిక ఎస్సై డి.నాగరాజుకు సన్మానం చేసి ప్రాంతా గత చరిత్రను వారికి వివరిస్తూ రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు కోసం చేసే కార్యక్రమాలకు సహకరించాలని వారిని ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన సమితి కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నియోజకవర్గ ఏర్పాటుకు తగిన సదుపాయాలు ఉన్నాయని, నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత నియోజకవర్గమైన రామన్నపేట ను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎస్కే చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, పోతరాజు శంకరయ్య, వరికల్ గోపాల్, ఎండి ఫజల్, గంగాపురం యాద య్య, గడ్డం యాదగిరి, నకిరేకంటి అశోక్, ఏలూరి రవి, నరేష్, పెండెం రవీందర్,బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ మంగళవారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వార్డులో సి సి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పట్ల, అభివృద్ధి పట్ల రాజీపడేది లేదని సంబంధిత అధికారులకు వెంటనే సిఫారసు చేసినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందచేత

మాడుగులపల్లి, ఏప్రిల్ 07 ప్రభాత వార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, ఆపద సమయం లో, అనారోగ్యంతో, ఆసుపత్రి లో చికిత్స పొందుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న మండలంలోని గురప్ప గూడెం గ్రామానికి చెందిన ఒగ్గిడి రాధిక కు 30000 వేల రూపాయల, పందిరి మంగమ్మ కు 18000 రూపాయల చెక్కులను, గురప్ప గూడెం సర్పంచ్ పందిరి మారయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల జానకి రెడ్డి ల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందచేశారు.

## అన్ని గ్రామాలలో ఉపాధి పనులు గుర్తించాలి

**..100మందికి పైగా పనులు కల్పించాలి**

**ఏ పి డి బాలకృష్ణ**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం అమల్లో భాగంగా క్లస్టర్ పరిధిలో ని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు గుర్తించాలని మిర్యాల గూడ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ అన్నారు. మంగళవారం మిర్యాల గూడ మండల పరిధిలోని రుద్రారం, లక్ష్మీపురం, కొత్తగూడెం గ్రామాలలో నర్సరీలను తనిఖీ చేసి మాట్లాడారు. ఎండల తీవ్రత పెరిగినందున నర్సరీలకు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నూరు శాతం జర్మినేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచ్ లు సమన్వయంతో అభివృద్ధి పనులు గుర్తించాలని ప్రతి గ్రామానికి వంద మంది కంటే ఎక్కువగా పనులు చేయించాలని కోరారు. ఎన్ఎంఎం ఎస్ ద్వారా హాజరు నమోదుకు ప్రతి 40 మందికి కూలీలకు ఒక మెట్ ను ఎంపిక చేయాలని, మేట్ ల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్ ఉండాలన్నారు. 50శాతం మహిళలు మేట్ లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏ పి ఓ లావుడి సూరా నాయక్, టీ ఏ రాజేశ్వరి, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు టంగుటూరు శ్రీనివాస్, బంటు సైదులు ముదిరాజ్, వీర నాయక్ ,అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణ మే పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలి

మిర్యాలగూడ. ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైనది కాదన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందుల గురి చేయటం అన్యాయమన్నారు. రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారన్నారు.సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని, దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు, ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, అవంతిపురం, ఆళ్లగడప సర్పంచులు వల్లపు దాసు సుజాత సురేష్, ఇంద్ర పల్లి కుమారి దేవదాస్ ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటూ నేరుగా కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరు బసవయ్య గౌడ్,పి ఐ సి కృష్ణ, మార్కెట్ కార్యదర్శి వెంకన్న, సహాయ కార్యదర్శి బాల్ శెట్టి,మధు బాబు గౌడ్, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, రాయిని పాలెం ములకల కాలువ సర్పంచులు చిలకల మురళి యాదవ్,కొండ శ్వేతజోష్ గౌడ్, ఏ ఈ ఒలు షఫీ,గోపి, పంచాయతి కార్యదర్శి శైలజ, ఆలగడప, మిర్యాలగూడ పీఏసీఎస్ ఇన్చార్జిలు పి.నాగయ్య,సతీష్ నాతోపాటు శ్రీనివాస చారి, కే.సైదులు, ప్రవీణ్, విజయ్, వెంకట్రాములు, సుధాకర్, సురేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర చెల్లింపు విషయంలో మిల్లర్లకు రైతన్నలకు మధ్య ఘర్షణ

**ధాన్యం కొనుగోళ్లను నిలిపివేసిన మిల్లర్లు**

**పలు మిల్లుల వద్ద భారీగా ట్రాక్టర్ ధాన్యం ట్రాక్టర్ల క్యూ**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జోక్యంతో ముగిసిన వివాదం**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** వర్ష సూచన ఉండటం చిరుజల్లులు పడుతుండటంతో అన్నదాతల ఆందోళన... మరోవైపు కనీస మద్దతు ధరను చెల్లించేందుకు మిల్లర్లు ముందుకు రాకపోవడంతో ధాన్యం ట్రాక్టర్లతో మిల్లులకు చేరుతున్న రైతన్నలకు మిల్లులో గుమస్తాలకు మధ్య ధాన్యం మద్దతు ధర, దిగుమతుల్లో జాప్యం సహా వివాదాలు మొదలై ఘర్షణ పడే స్థాయికి పరిస్థితులు చేరుకున్నాయి. ఈ క్రమంలోనే ఈనెల 6వ తేదీ సాయంత్రం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామ శివారులోని ఓ రైస్ మిల్లుకు ఓ రైతు తెచ్చిన ధాన్యం కొనుగోలు విషయంలో సదరు రైస్ మిల్లుకు చెందిన గుమస్తా ధాన్యంలో క్వాలిటీ లేదని మీరు అడిగిన ధర రాదన్న విషయమై తేల్చి చెప్పగా ధాన్యంలో నాణ్యత ఉందని కనీసం మద్దతు చెల్లించాలన్న అంశంపై ఘర్షణ చోటు చేసుకుంది. ఈ విషయాన్ని కోపంగా తీసుకున్న మిర్యాలగూడ రైస్ మిల్లర్లు ఈనెల 6వ తేదీ సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు ధాన్యం కొనుగోళ్ల ను నిలిపివేశారు. మిల్లర్లు సిండికేట్ గా మారి పచ్చ గింజ పేరిట మద్దతు ధర చెల్లించడం లేదని రైతన్నల ఆరోపిస్తుంటే ధాన్యంలో క్వాలిటీ లేదని నాణ్యమైన వడ్లను మద్దతు ధరకు మించి కొనుగోలు చేస్తున్నామని మిల్లర్లు చెబుతున్నారు. అయితే అధికారులు నిత్యం సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ను సాఫీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఉన్నది.



# మిర్యాలగూడ వార్త

## మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రోడ్డు ఎక్కిన రైతులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైత న్న రైస్ మిల్లర్లు సీజన్ ప్రారంభంలో క్వింటాళ్ల ధాన్యానికి చెల్లించిన మాదిరిగానే ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సుమారు 100 నుంచి 200 మంది రైతులు నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం పరిధిలోని మహా తేజ మిల్లు వద్ద అద్దంకి నార్కెట్ పల్లి ప్రధాన హైవేపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. పచ్చ గింజ, తాలు, ఇతర సాకులతో ప్రభుత్వం క్వింటాళ్లకు ప్రకటించిన గ్రేడ్ ఏ రూ. 2389, సాధారణ రకం వడ్లు రూ. 2369 చెల్లించేందుకు సైతం రైస్ మిల్లర్లు ముందుకు రావడం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటీ గా ఉన్న వడ్లకు సీజన్ మొదట్లో ఇచ్చినట్లుగానే రూ. క్వింటాళ్లకు 2600 నుంచి 2700 చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 40 నిమిషాల పాటు రైతులు ధర్నా చేయటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న వేములపల్లి ఎస్ ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి రైతులు చేపడుతున్న ధర్నా వద్దకు చేరుకున్నారు. రైస్ మిల్లర్లతో చర్చించి సరైన ధరలు చెల్లించేందుకు సహకరిస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జోక్యంతో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

తమ రైస్ మిల్లర్లు, గుమస్తాల పట్ల కొంతమంది రైతులు అభ్యంత



రకరంగా వ్యవహరించారని మిల్లర్లు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిలిపివేసినట్లు సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిల్లర్స్ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తో కలిసి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై చర్చించారు. రైతులకు మద్దతు ధర చెల్లించడంతో పాటు రైతులు మిల్లర్స్ ఎటువంటి ఘర్షణ పరిస్థితులు తలెత్తకుండా సమన్వయం తో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కార్యదర్శి పొలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బండారు కుశలయ్య, సంతోష్ రెడ్డి, రేపాల మధుసూదన్, గుడిపాటి శ్రీనివాస్, రేపాల అంతయ్య, మోహన్ రావు, మాశెట్టి శ్రీనివాస్, పూనాటి తిరుపతిరావు, అల్లాని రమేష్, మురళి, రవి తదితరులు ఉన్నారు.

# రైతాంగాన్ని దోపిడీ చేస్తున్న మిల్లర్లు, దళారులు

**రోజుకు ధరతో నిలువు దోపిడి**

**రైతులను బిచ్చగాళ్లగా చూస్తున్న మిల్లర్లు**

**కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలి**



**గరిడేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతాంగాన్ని మిల్లర్లు, దళారీలు ఏకమై నిలువు దోపిడీ చేస్తున్నారని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని గానుగబండలో మంగళవారం జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం రైతులు కష్టపడి ధాన్యం పండిస్తే దానిని మిల్లర్ల దగ్గరకి వెళ్లి అమ్ముకోవడం కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. కొంతమంది మిల్లర్లు రైతులను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లర్ల వద్దకు ధాన్యం తీసుకుని వెళ్లిన రైతులను చులకనగా చూస్తూ సరైన ధర చెల్లించాలంటూ రైతులు అడుగుతే కసురుకుంటూ ఇక్కడి నుంచి వెళ్ళిపో అని అంటున్నారని ఆయన తెలిపారు. మిల్లర్లు ఇష్టారాజ్యంగా రోజుకు ఒక ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తో మిల్లర్ల ఆగడాలకు అంతం లేకుండా పోతుందని ఆయన తెలిపారు. మిల్లర్లు గ్రామాలలో దళారులను ఏర్పాటు చేసుకొని ధాన్యం కొనుగోలు చేస్తూ నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు, దళారులు చేస్తున్న మోసాలు నిలువు దోపిడీ కళ్ళకు కట్టినట్టు కనబడుతున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు ఏమీ పట్టనట్లుగా చోద్యం చూస్తున్నారే తప్ప రైతులకు అండగా నిలబడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, పొలానికి అనేక రకమైన తెగుళ్లు వచ్చినప్పటికీ ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులను తెచ్చుకొని తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంటను పండించినట్లు ఆయన తెలిపారు. తీరా చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీలు మోసాలు చేస్తున్నారు తప్ప గిట్టుబాటు ధరను ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తొస్తున్నార తప్ప ఎన్నికల అనంతరం రైతులను మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ దాఖలాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులు దోపిడీకి గురుగాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరపయ్య, రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, ఈశ్వర చారి, పోకల నరసింహారావు, షేక్ నబి సాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య, షేక్ పీరి సాహెబ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల కోసం ఆదర్శంగా మోడల్ కాలనీ నిర్మాణం

**రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకే ఇండ్లు**

**అనర్హులకు ఇస్తే అధికారులపై కఠిన చర్యలు**

**మొదటి విడతలో 1500 మంది లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ**

**మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 7, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రామస్వామి గుట్ట సమీపంలో 116 ఎకరాలలో రూ 200 కోట్లతో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్ రూమ్ మోడల్ హౌసింగ్ కాలనీ తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు కల్పిస్తున్న అతిపెద్ద గృహ నిర్మాణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ 2160 ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు అనంత రం నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ మోడల్ కాలనీని పారదర్శకంగా పూర్తిస్థాయిలో భూమి కొనుగోలు చేసిన వ్యయం కాకుండా నిర్మాణానికే 125 కోట్లు వెచ్చించడంతో పాటు మరో 20 కోట్లు తాజాగా మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా రూ 10 కోట్లతో మోడల్ కాలనీలో తెలంగాణా పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, మరో 10 కోట్లతో అంగన్ వాడి కేంద్రం, కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ సి.సి రోడ్ల డ్రైనేజీల నిర్మాణాలు చేస్తున్నా మని అన్నారు. ఏప్రిల్ చివరి నాటికీ మోడల్ కాలనీ ప్రారంభోత్సవం కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ లోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తామని మొదటి విడతలో అధికారులు 1500 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రకటించారు. లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా పూర్తి స్థాయిలో పారద ర్శకంగా చేస్తామని మంత్రి ప్రకటించారు. అనర్హులను సిఫార్సు చేసిన వారిపై చర్యలు తీసుకోవా లని లబ్ధిదారుల జాబితాను ఒకటికి రెండు సార్లు నిశితంగా పరిశీలించా లని ఒక్క అనర్హుడి పేరు జాబితా లో ఉన్నా మోడల్ కాలనీ నిర్మాణ సంకల్పం దెబ్బ తింటుందని ఆయ న అధికారులకు నిర్దిష్టమైన ఆదే శాలు ఇచ్చి హెచ్చరించారు. యాసం గి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు పై మంత్రి మాట్లాడుతూ యాసంగి సీజన్లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని అంచనా ఉందని దీప్రభుత్వం 90 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడా నికి ప్రణాళికలు రూపొందించిందని, ఇందులో 30 లక్షల టన్నుల సన్న రకం, 60 లక్షల టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్రంలో 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు తో పాటు 16 కోట్ల గన్ని బ్యాగులు కూడా సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు మంజూరు చేశామని, ఒక్కొక్క కేంద్రానికి ఒక సూపర్వైజర్ ఉంటారని, పిపిసి సెంటర్లను ఇంకా వేగవంతం చేస్తామని మంత్రి ప్రకటించారు. తదుపరి మంత్రి హుజూర్నగర్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి జిల్లాలో కొను గోలు కేంద్రంలో మౌలిక సదుపాయా లు కల్పించాలని ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బం ది లేకుండా మౌలిక సదుపా యాలైన త్రాగునీరు, క్లీన్ యంత్రాలు, ధాన్యం డ్రై వాష్ చేయు యంత్రాలు, తార్పా లిన్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను మంత్రి అన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయం లో 437 మందికి 1 కోటి 80 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ చెక్కులు అందజే శారు. అలాగే 259 మంది అంగన్వా డి టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ముఖ్, మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొ న్నారు

# రేపటి భవిష్యత్ పునాదులు విద్యార్థులే

## జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 7,ప్రభాత వార్త :** విద్యార్థులే రేపటి భావితరానికి పునాదులని జిల్లా విద్యాశాఖ అధి కారి కే. అశోక్ అన్నారు. మంగళ వారం హుజూర్ నగర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని తరగతి గదులను సంద ర్శించి విద్యార్థులచే పాఠ్యాం శాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థు లతో మాట్లాడుతూ రేపటి భవిష్య త్తుకు పునాదులు మీరే అని ఎస్ ఏ 2 పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతం సాధిం చాలని, వారికి సలహాలు సూచనలు అందించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల ఆవరణను పరిశీలించి వాటి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రేపటినుండి జరుగు సమ్మేటివ్ 2 పరీక్షలను అన్ని పాఠశాలల యాజ మాన్యాలు కాల నిర్ణయ పట్టిక ప్రకా రం నిర్వ హించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మహబూబ్ జానీ, వెంకటయ్య కె.వి.సత్య నారాయణ, లావణ్య, జయమ్మ, అనూష, వి ద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 07,ప్రభాతవార్త:**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లింగగిరి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొం దించడానికి ఆరోగ్య సిబ్బంది గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్. వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం, మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్ వైజర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివ, ఇందిరాలరామకృష్ణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలి

**వైద్యాధికారి నీ పున్న నాగిని**




**నేరేడుచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని పున్న నాగిని సూచించారు, మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారుఈ సందర్భంగా ఆమె శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీశిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగుట మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనికోరారు. ఈర్యాలీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, నర్సయ్య, పుష్పవతి సునీత, రేణుకఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**మోటకొండూర్, ఏప్రిల్ 07, ప్రభాత వార్త:**

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పెదబావి, చాకంపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు అన్నారు. అనంతరం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుం దన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు 370 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు, మండల పశు వైద్యాధికారి శ్రీకాంత్ సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొత్త రాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, ఇంద్రనగర్ గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచులు బొత్త రాములు, లక్ష్మి రామచంద్రం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు టీకాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో 331 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి ఉప సర్పంచులు గుమ్మడి బాలరాజు ,యాదలక్ష్మి రాములు, ఎల్ ఎస్ ఎ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శ్యాంశుద్దీన్, బైఫ్ ప్రవీణ్ ,గోపాలమిత్ర లు హర్ష, మహేష్, గ్రామస్తులు మారం శీను, మల్లెపు నరేష్ ,రైతులు పాల్గొన్నారు

## బాధితురాలికి అండగా ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 0 7 ప్రభాతవా ర్త**

గతనెల మార్చి 21వ తేదీన స్వామివారి దర్శనానికి వచ్చిన మేడ్చల్ జిల్లా తిప్పాయగూడెం కు చెందిన అనిత అనే భక్తురాలు దర్శనం అనంతరం కొండ కింద కు వెళ్లే క్రమంలో ఒకేసారి 4,5 బస్సులు ఒకేసారి రావడంతో సీటు కోసం భక్తులు దిగబడ్డారు. ఈ క్రమంలో భక్తురాలు అనిత కింద పడిపోగా డ్రైవర్ అజాగ్రత్త వలన బస్సు టైరు ఆమె కాలు పై నుండి వెళ్లడంతో బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భక్తురాలు దీనస్థితిని చూసిన ఎస్పీఎఫ్ సిబ్బంది ఆమెకు చికిత్స కోసం సహాయంగా 22,400 అందజేశారు. దేవస్థానం ఎస్పీఎఫ్ సిబ్బంది కేవలం విధి నిర్వహణకు పరిమితం కాకుండా బాధితురాలికి సహాయం చేసిన ఘనత ఎస్ పి ఎఫ్ సిబ్బందికి దక్కింది. అలాగే తెలంగాణ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు దేవస్థానంలో మంగళవారం యాదగిరిగుట్ట మండలం తులసి కాటేజీ నుండి మల్లాపురం వరకు టెన్ కే రన్ పరువు పందాన్ని నిర్వహించారు. ఇందులో ఎస్పీఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నట్టు ఎస్సై శేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కనకయ్య రాజయ్య నాగేశ్వరరావు మాణిక్ ప్రభు మోహన్ రెడ్డి రాజా గౌడ్ పాండు గోపి ప్రవీణ్ నందు నాయక్ కురుమూర్తి రమేష్ వీరేష్ మురళి శ్రీకాంత్ రెడ్డి మహేష్ సిద్ధులు నవీన్ సందీప్ రెడ్డి కృష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాటాలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించాలని డి హెచ్ పీ ఎస్ జిల్లా అధ్యక్షురాలు హేమలత తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితి



ఆధ్వర్యంలో మర్రి గూడెం గ్రామం లో మంగళవారం నాతకాని కిష్టమ్మ ఆధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత ,జిల్లా సమితి సభ్యురాలు మాధురి, భాగ్యమ్మ కమిటీ ఏర్పాటు జరిగింది.. రాజ్యాం గాన్ని కాపాడుకుందామని, సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించాలని, .ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలుకై డి హెచ్ పి ఎస్ పోరాడుతుందని జిల్లా అధ్యక్షురాలు హేమలత తెలిపారు. .ఈ నూతన కమిటీలో ఎన్నికైన అధ్యక్షురాలు జి. యాదమ్మ కార్యదర్శి ఎన్. లక్ష్మి ఉపాధ్యక్షురాలు, ఎస్.లక్ష్మి కోశాధికారి బి. పద్మ లను అభినందించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**తుర్కపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):**

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చైతన్య సూచించారు. మంగళవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న గేదెలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలో మొత్తం 80 పశువులకు టీకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మైదం రంగయ్య, ఉప సర్పంచ్ కేతావత్ సాయి నాయక్, వార్డు సభ్యుడు ఆలేటి నాగార్జున, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని 6 వ వార్డు బహదూర్ పేట పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్,డాక్టర్ సరిత, సాయి తేజ, హెచ్ ఈ ఓ యాకయ్య, హెచ్ ఎస్ మరియమ్మ, డి ఈ ఓ కిష్టయ్య, ఏఎన్ఎం స్వరాజు లక్ష్మి, అనిత, ఆశ వర్కర్ మంజుల, లలితా, అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి, వార్డు అధికారి పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత్నతలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ రహిత సమాజం,, పారిశుద్ధం, గ్రీనరీ ఆదర్శ గ్రామం తీర్చిదిద్దడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని టి ఓ టి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వార్డు సభ్యుల రెండవ బ్యాచ్ రెండో రోజు శిక్షణ టి ఓ టి భాస్కర్ రెడ్డి అందించి వార్డు సభ్యుల బాధ్యతలు హక్కులను వివరించారు. ఎంపీడీవో నాగవేణి ఎం పి ఓ ఆవుల కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

**రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవా:**



రాజపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్వీపర్ కేశపురం బుచ్చి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐ రాంసింగ్ పెద్ద కూతురు అల్లుడు ఠాకూర్ కవిత గోపాల్ సింగ్ మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి రూ. 25 వేలు అందజేశారు. ఠాకూర్ నారాయణ సింగ్, ఠాకూర్ శంకర్ సింగ్ కుటుంబ సభ్యులు రూ 25 వేలు అందజేశారు. మృతుడి దశదినకర్మ ఖర్చులకోసం సీఐ రాంసింగ్ చిన్న కూతురు మమత మధుసూదన్ దంపతులు రూ. 30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధ మల్ల నవనీత నర్సింలు, ఠాకూర్ నర్సింగ్ బాన్సింగ్, దొబ్బల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఓర్వలేక బిఆర్ఎస్ దుష్ప్రచారం



**రాజాపేట ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య రాజపేట మండలంలో ప్రధాన రహదారులు, హై లెవెల్ బ్రిడ్జిలు సాగునీరు అనేక సంక్షేమ పథకాలను ముందుండి ప్రగతి పథంలో నడుపుతుంటే బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రభుత్వ మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నెమల మహేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాజపేటలో మాట్లాడారు. ఖబర్దార్ బిఆర్ఎస్ నేతల్లారా మీరు చేయలేని పనులు ఈ ప్రభుత్వం చేస్తుందనే చూడలేక ఓర్వలేక మండల ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారన్నారు. మీ వంకర బుద్ధిని రాజపేట మండల ప్రజలు గమనిస్తున్నారన్నారని, ప్రతిపక్షంగా సలహాలు సూచనలు ప్రజా ప్రభుత్వానికి అందిస్తే బాగుంటదని హితవు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి, నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ మసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యదర్శులు ఇంజనరేష్, పిట్టల జయరాములు, ఏఎంసీ డైరెక్టర్ విట్టల్, నాయకులు మెండు భాస్కర్ రెడ్డి, మండల సర్పంచులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునర్నిర్మాణ కమిటీ



**రాజాపేట ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో శివాలయంలో నిర్వహించిన సమావేశంలో శివాలయ పునర్నిర్మాణ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కల్లూరి మాధవరెడ్డి అధ్యక్షులు గా సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు బొడ్డుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి శ్రీధర్, కోశాధికారి కటకం చిన్న వెంకటేష్, కార్యదర్శి పొట్టబత్తిని మల్లికార్జున్,సహాయ కార్యదర్శి కీసరి వెంకటేష్ గౌడ్,లోక శ్రీశైలం గౌరవ సలహాదారుడు శనిగల చంద్రశేఖర్ శ ర్మ సలహాదారులు చింతపండు శ్రీధర్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి ధర్మకర్తలుగా కలకుంట్ల పోచయ్య, కుందనపల్లి నరసింహులు, బత్తెం సిద్దిరాములు, బందెల యాదగిరి, కటకం నాగభూషణం,ఎక్స్ అఫీషియో సభ్యులుగా కటకం రమేష్, మిట్ట వేణు గౌడ్,గంగ నాగభూషణం, మ్యాక ఐలయ్య, వడ్లకొండ రమేష్ ని ఎన్నుకున్నారు.

## బొందుగులలో హెల్త్ క్యాంప్

**రాజాపేట ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం బొందుగుల గ్రామం లో హెల్త్ క్యాంప్ జరిగింది. ఈ క్యాంపు ను గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ప్రారంచారు. ఈ కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందన్నారు. బిపి షుగర్ క్యాన్సర్ టీబీ వారికి రక్త పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. డాక్టర్ మోసెస్ రాజ్, హెచ్ ఈ ఓ భీకు నాయక్ , సూపర్స్వర్ లు ప్రేమలత,విజయలక్ష్మి పల్లె దావఖన డాక్టర్ మానస హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, అలేఖ్య పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలగిరిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి.

*తిరుమలగిరి ఏప్రిల్ 7 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి



ఆదేశానుసారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ మరియు సూర్యాపేట ఆర్డిఓ కు పోస్ట్ ద్వారా వినతి పత్రం ఇవ్వనైనదని తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ అన్నారు వాటితో పాటు తిరుమలగిరి మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ జాన్ మహమ్మద్ కు మంగళవారం నాడు వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమం తిరుమలగిరి మండల జనసేన పార్టీ నాయకులు గిలకత్తుల వెంకన్న గౌడ్ గంట లక్ష్మణ్ మల్లెపాక అనిల్ మద్దెల సందీప్ పాల్గొన్నారు

## 11వ వార్డులో కంప చెట్లు తొలగింపు.

*తిరుమలగిరి ఏప్రిల్ 7 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ



11వ వార్డులోని చెత్త నివారణ కంప చెట్లను తీసివేయడం మురికి కాలువ చెత్త నివారణ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ ఆమె మాట్లాడుతూ 11వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయించుకుంటామని అందరి సహకారంతో వార్డులు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె చెప్పారు ఆమె వెంట ఎండి షకిల్ పాషా యెల్సొజు మహేష్ చారి పాలబిందెల వెంకేటేష్ గదరబోయిన వీరేష్ యాదవ్ ముఖేష్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయంఉండును,వినియోగదారులు సహకరించాలి.

*సూర్యాపేట, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:*

పట్టణంలోని విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి విద్యుత్ తీగల కు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించుట కారణంగా, బుధవారం అనగా తేదీ 08.04.2026 ఉదయం 08.30 గంటల నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయం ఉండును కావున వినియోగదారులు సహకరించగలరు, విద్యుత్ అంతరాయం కలుగు ప్రాంతాలు అయ్యప్ప స్వామి గుడి దగ్గర, మంజీరా వాటర్ ప్లాంట్ సందు, భగత్ సింగ్ నగర్, శ్రీనగర్ కాలనీ, కలెక్టరేట్ రోడ్డు ఉండును అని,1టౌన్ ఏ ఈ తెలిపారు.

## సమగ్ర ఆరోగ్యం వైపు అడుగులు వేయాలి..

### డి ఎం హెచ్ ఓ. పెండెం వెంకటరమణ..

*నూతనకల్..... ఏప్రిల్ 07 ప్రభాతవార్త.*

.సమగ్ర ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని డిఎంహెచ్వో డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ,అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే అతను నివసించే పర్యావరణంతో పాటు చుట్టూ ఉండే జంతుజాలం కూడా సురక్షి తంగా ఉండాలని అన్నారు. అడవుల నరికివేత, వన్యప్రాణుల మనుషులపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.ఎబోలా,నిపా, కోవిడ్ 19, మంకీ ఫాక్స్ వంటి వ్యాధులు ఉదాహరణలని లంపి స్కిన్ డిసీస్, బర్డ్ ఫ్లూ వంటి వ్యాధులపై ముందస్తు నిఘా బలోపేతం చేయాలని,కాలుష్య నియంత్రణ చేయాలని గుండె సంబంధిత వ్యాధులు మధుమేహం వంటి వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం,వైద్యులు, ఆరోగ్య సిబ్బంది,పశుసంవర్ధక శాఖ,పర్యావరణ శాఖ,ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని,పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే మనిషికి మహాభాగ్యం లభిస్తుందని ఆ నిదానంతోనే ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి ఆశ్విత రెడ్డి సిహెచ్ఓ చరన్ నాయక్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మందుల సామెల్

*తుంగతుర్తి. ఏప్రిల్ 7. ప్రభాత వార్త*

కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రతిపక్షాలు తట్టుకోలేక రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును అందించలేదని విమర్శించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని



గుర్తు చేశారు. రెండో విడతలు మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.రైతులు గిట్టుబాటు ధర పొందాలంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలని అన్నారు.దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. వేసవికాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీడ,నీటి వసతి తోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు సకాలంలో అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తాహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, కోపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎస్ కే బడే సాబ్, సొసైటీ సీఈవో యాదగిరి, . ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి,మద్దిరాల, నూతనకల్, నాగారం, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దొంగరి గోవర్ధన్,అవిల మల్లు, తోడుసు లింగయ్య, నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రేగటి రవి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బికోజి,తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, గంగరాజు,పచ్చిపాల సుమతి,దాయం ఝాన్సీ రాజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను నాయకులు యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి ఈఓ లక్ష్మి

*మోతె, ఏప్రిల్ 7 ప్రభాత వార్త..*

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈఓ లక్ష్మి సూచించారు. మండలంలోని నర్సింహాపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఏఎల్ఎంసీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నమోదైన ప్రతి లబ్ధిదారు తప్పనిసరిగా భోజనం చేయాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకుని హాజరు నమోదు చేయాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ బేబీ, ఉప సర్పంచ్ బొల్లం యలమంచి యాదవ్, వార్డు సభ్యులు కట్ల శేఖర్, జి. సుమలత, ప్రధానోపాధ్యాయులు వీరయ్య, అంగన్వాడీ టీచర్ లలిత, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

*తుంగతుర్తి. ఏప్రిల్ 7. ప్రభాత వార్త*

ఈనెల 9న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రామాలయ అర్చకుడు కాటూరి రామాచార్యులు అన్నారు. మంగళవారం



తుంగతుర్తిలోని రామాలయంలో సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సమ్మేళనానికి ధర్మరక్షణ పీఠం జగిత్యాల శ్రీశ్రీశ్రీ డాక్టర్ లక్షీ ్మ నారాయణ స్వామిజీ హాజరవుతారని, పార్టీలకు అతీతంగా అందరూ హాజరుకావాలన్నారు. ముఖ్యంగా శివస్వాములు, అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు, దుర్గామాత స్వాములు, హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులు గోపగాని రమేష్ గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, కాసం మల్లయ్య, తల్లాడ కేదారి, అంబటి రమేష్, పెండెం మధుసూదన్, బత్తుల శ్రీను, అంబటి రాములు, ఎనగందుల గిరి, గూడూరి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదానం చాలా గొప్పది

*మోతె, ఏప్రిల్ 7 ప్రభాత వార్త...*

విద్యాదానం అత్యంత గొప్పదని జి.సి.డి.ఓ పూలం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో నరసింహపురం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొండా లక్ష ్మయ్య మనవడు కొండా ఆర్యన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య మాత్రమే మనుషుల జీవితాలను మార్చగలదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. వేడుక లో భాగంగా కొండా లక్ష ్మయ్య కుటుంబ సభ్యులు పాఠశాలకు రూ.15 వేల విలువైన సౌండ్ బాక్స్ సిస్టమ్‌ను ఉచితంగా అందజేశారు.భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. తమ గ్రామంలో పాఠశాలకు రూ.8 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, సర్పంచ్ అనురాధ, ఎస్.ఓ. క్రాంతి కుమారి, ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు కొత్తూరు గణేష్, కందిబండ గోపి, కొండ నాగేశ్వరరావు, కొమ్ము లింగరాజు, పరిపూర్ణ చారి, కొత్తూరు అశోక్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# క్రషర్ పనులు నిలిపివేయాలి: బిజెపి నేతలు

**రాజాపేట ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

, రాజాపేట మండలంలోని చల్లూరు 322 సర్వే నెంబర్లో అక్రమంగా క్రషర్ ఏర్పాటుచేసి కొండలను పిండి చేస్తున్న క్రషర్ పనులు నిలిపివేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం చల్లూరు గ్రామంలో అక్రమంగా చేస్తున్నటువంటి క్రషర్ పరిశీలించి ప్రకృతి విధ్వంసం చేసి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నా వారిపై చర్యలు తీసుకుని వెంటనే పనులు ఆపాలని కోరారు. అనుమతులు ఉన్నాయా? లేదో వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, మండల జనరల్ సెక్రెటరి మెండు భగవాన్ రెడ్డి, మాజీ పాల చైర్మన్ గాండ్ల నరస్నిగరావు, కుమ్మరి లక్ష్మణ్, మాయకోటి రాజు,లక్కాపుల మాధవి తదితరులు పాల్గొన్నారు.







# శ్రీనిధి నిధుల్లో భారీ గోల్ మాల్

**సోషల్ ఆడిట్లో చింతలపాలెం మండలం**
**రూ2.35 కోట్ల కుంభకోణం అనుమానం**
**పైలెట్ ప్రాజెక్ట్ లోనే బయటపడ్డ అవకతవకలు**
**గ్రామ సభల్లో మహిళల ఆగ్రహం**

**చింతలపాలెం, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త):**





దేశానికి గ్రామీణ ప్రాంతాలే పట్టుకొమ్మలని గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలు అర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యం తో మహిళల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి శ్రీనిధి పథకం ద్వారా మహిళలకు అందించిన రుణాల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. ఇటీవల చింతలపాలెం మండలంలో జరిగిన సోషల్ ఆడిట్ లో 2020 నుండి 2024 వరకు ఇచ్చిన శ్రీనిధి లోన్ల లో మండల వ్యాప్తంగా కోట్ల రూపాయల అవకతవకలు ఉన్నట్లు విషయాలు వెలుగులోకి వచ్చాయి. చింతలపాలెం వివో1, గుడిమల్కాపురం వివో1,2, పీక్లా నాయక్ తండ వివో ల పరిధిలో జరిగిన ఆడిట్ లో రుణాలు తీసుకున్న సంఘాల నుంచి తిరిగి చెల్లించని బాకీలు కోట్ల రూపాయల లో ఉన్నట్లు గుర్తించారు. శ్రీనిధి పథకం లో లోపభూయిష్టంగా ఉన్న నిబందనలు గుర్తించిన కొందరు తీసుకున్న రుణాలు ఎగవేయాలనే ముందుగానే నిర్ణయించుకుని సంఘాల ఏర్పాటు , సంఘ లో సభ్యుల పేర్లను చేర్చడం లాంటివి ప్రణాళికాబద్దంగా చేస్తున్నారు. సంఘం లోని సభ్యులు చెల్లించిన రుణవాయిదాలను చెల్లించినా కొందరు సంఘ లీడర్లు , వి వో లు అవి బ్యాంకులకు చెల్లించకుండా తమ స్వంత అవసరాలకు వాడుకుంటున్నారు . సోషల్ ఆడిట్ లో ఎంతమేర అవకతవకలు జరిగాయో బయటపడ్డ రిపోర్ట్ ను ప్రజలకు చెప్పటానికి కూడా ఆడిట్ అదికారులు సంసయిస్తున్నారంటే నిధుల గోల్ మాల్ భారీగానే జరిగినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు .గ్రామ సభల్లో పలువురు మహిళలు మాట్లాడుతూ తాము తీసుకున్న రుణాలు పూర్తిగా చెల్లించినా కాని ఇంకా బాకీ ఉన్నట్లు ఆడిట్ వచ్చిన అధికారులు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదాలవల్లనే గోల్ మాల్ జరిగిందని వివోలు లీడర్లు కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారని మహిళలు ఆరోపిస్తున్నారు .పైలెట్ ప్రాజెక్ట్ లోనే ఈ స్థాయి అవకతవకలు బయటపడటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ సభల్లో చింతలపాలెం సర్పంచ్ రామకోటిరెడ్డి, గుడిమల్కాపురం సర్పంచ్ పోల్నేది నరసమ్మ శ్రీనివాస్,పిక్ల నాయక్ తండా సర్పంచ్ లాకావత్ సైదులు, ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శులు, ఆడిటర్లు, వివోలు, సీసీలు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లలిత మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని దత్తాయ పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చల్ల స్వరూపారాణి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వేలుపల్లి బుజ్జవానికుంట తండా, వెంకటాపురం గ్రామాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలవడం జరిగిందని




ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా మోటివేషన్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పొన్నాల సత్తయ్య, మహేశ్వరి సుధాకర్ , నరసింహులు, ఇటికాల సౌజన్య, సిఆర్పి వీరస్వామి, పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లపై వేగం పెంచాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వా ం కా ెం డ్డి పాల్గొన్నారు. ఇండ్ల నిర్మాణాల ప్రగతిని విప్ బీర్ల ఐలయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇప్పటికే స్లాబ్ స్థాయికి చేరుకున్న ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంగపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు విద్యుత్, రహదారులు, మంచినీటి వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధి దా రులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పై ఆరోపణ చేయడం సరికాదు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 7**

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే భగత్ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మచ్చలేని నాయకుడైన 40 ఏళ్లుగా పరిపాలన చేస్తున్న జానారెడ్డి పై, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పై ఆరోపణలు మానుకోవాలని అన్నారు. గతంలో శాసనసభ్యులుగా చేసినప్పుడు ఎప్పుడు కూడా మా నాయకులు అనవసరమైన ఆరోపణలు చేయలేదని భగత్ గుర్తుంచుకోవాలని అన్నారు. వలసవాదివి, అభివృద్ధికి ఆటంక వాదివి, స్థానిక సంస్థ ల్లో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు ఇసుక దందా, మట్టి దందా ఆరోపణలు సరికాదన్నారు, ఇందిరమ్మ ఇండ్ల కోసం పర్మిషన్ తీసుకొని నడిపిస్తున్నామని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో పేకాట, గంజాయి, దందా చేసి దొరికిన చరిత్ర మీదని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన పాలనలో అభివృద్ధి కోసం పాటుపడామని గత రెండేళ్లుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, అనేక పథకాలు ప్రవేశపెట్టామని ఆయన అన్నారు. ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకొని బుద్ధిగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. మా నాయకులు మచ్చలేని నాయకులు గా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్అయితగోని మధు, మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, గౌడ్, పోలే రవి, మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదాం

**తుర్కపల్లి ,ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత అన్నారు. మంగళవారం




తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి వసతులు ఇతర అంశాలను పరిశీలించి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ ల సమగ్ర నిర్వహణకు ఆశ్రమ నిర్వహణకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పరిశుభ్రత నేడు సమాజంలో ఫాస్ట్ ఫుడ్ అధికంగా ఉండి అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని దానిని నివారణ చేయాల్సిన సెల్ ఫోన్లను చూడడం మానడం ద్వారా మానసికంగా ఆరోగ్యపరంగా దెబ్బతింటామని దానిని కూడా నియంత్రించడంతో జాగ్రత్త వహించాలని అన్నారు .ఈ సంవత్సరం ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదామని నినాదంతో ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని అన్నారు మాదాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ సలహా న్యాయవాది నాగరాజు పాల్గొని వరకట్నం నిషేధం గృహహింస చట్టాలు శిక్షలు అంశాలపై రాజ్యాంగంలోని ఆరోగ్య హక్కుల అంశాలపై పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

### సిఐటియు మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి

**నేరేడుచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడుతామని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి హెచ్చరించారు, మంగళవారం నేరేడుచర్ల లో జరిగిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశాలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చలో అసెంబ్లీ కార్యక్రమంలో చేపడితే పోలీసులు అక్రమ అరెస్టులు లాఠీ ఛార్జ్ చేసి నాయకులపై అక్రమ కేసులు పెట్టినారని మహిళలను చూడకుండా రోడ్డు మీద రోడ్డుమీద లాక్కెళ్లారని అనేకమందికి గాయాలయి సొమ్మసిల్లు పడిపోయారని అన్నారు ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని లాఠీచార్జ్ చేస్తే సమస్యలు పరిష్కారం కావని ప్రభుత్వం తరఫున హెల్త్ డిపార్ట్మెంట్ కు చెందిన ఒక అధికారిని పంపించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఆశాలపై పెట్టిన కేసులను కొట్టి వేయాలని ప్రభుత్వం వెంటనే ఆశ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు



చర్చలకు పిలవాలని లేని ఎడల త్వరలో నిరవేదిక సమ్మెలోకి వెళ్తామన్నారు,ఆశాలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని , అధిక పని భారం తగ్గించాలని సీనియార్టీ ప్రకారం రెండవ ఏఎన్ఎం గా గుర్తించాలని ఆశాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పదవి విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు ఈ సమావేశంలో గరిడేపల్లి సిఐటియు మండల కన్వీనర్ ఎస్ కే యాకూబ్ తులసి యశోద మంజుల స్వర్ణ విజయరాణి సునీత మాధవి ఏ సీత కే పావని ఆశలు పాల్గొన్నారు

## స్విమ్మింగ్ పోటీలలో పథకాలు సాధించిన మండల వాసి

**హుజూర్ నగర్ రూరల్,ఏప్రిల్ 07,ప్రభాతవార్త:**





హుజూర్ నగర్ మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన కీత శ్రీనివాసరావు స్విమ్మింగ్ పోటీలలో రెండు స్వర్ణ, రెండు రజత పథకాలు సాధించాడు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో డ్రామిడ్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ స్థాయి స్విమ్మింగ్ పోటీల లో శ్రీనివాసరావు తన ప్రతిభను చాటారు. మొత్తం 4 ఈవెంట్స్ లలో పాల్గొని 2 స్వర్ణ పతకాలు, 2 రజత పతకాలు సాధించారు.ఇటీవల యోగలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో బహుమతి సాధించాడు. తన వరుస విజయాలతో గ్రామం పేరు రాష్ట్రాలకే కాదు ,దేశ వ్యాప్తంగా ప్రతిధ్వనించేలా చేస్తున్నారు.యోగ, స్విమ్మింగ్, స్పీడ్ వాక్ వంటి మూడు వేర్వేరు క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ బంగారు పతకాలు సాధించడం అనేది చాలా అరుదైన ఘనత అని,స్పాన్సర్స్ మద్దతు ఉంటే దేశానికి గర్వకారణంగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు శ్రీనివాసరావుని అభినందించారు.

## అంగన్వాడీలో ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రాలలో బోధించే ప్రాథమిక విద్యను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని రెండవ వార్డు కౌన్సిలర్ యారవ లక్ష్మి శ్రీనివాస్ అన్నారు, మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ 2 లో ఆరోగ్యలక్ష్మి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం బాలామృతాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు, ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు ఉపేంద్ర, చంద్రిక, ఆశా వర్కర్లు గురవమ్మ, దేవకమ్మ, వైష్ణవి తదితరులు ఉన్నారు.

## పోలీసులు బాధితుడి వద్దకు వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు

**వలిగొండ మార్చి 7 ప్రభాతవార్త :**

ప్రజలకు భద్రతతో కూడిన భరోసా కల్పించేందుకు,ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపితమైంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి నీ౹ళి నమోదు చేసిన ఘటన వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని ఎం తుర్కపల్లి గ్రామంలో ఉదయం 11:00 గంటల సమయంలో ఉడుత నరసింహా అనే వ్యక్తి తనను తన గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య అనే వ్యక్తి కర్ర తో కొట్టగా, గాయపడిన అతను స్థానిక రేణుకా దేవి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ యాజమాన్యం లీలిది కోసం పోలీస్ స్టేషన్‌కు



సమాచారం ఇవ్వగా అతను పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా వెంటనే వలిగొండ ఎస్.ఐ. యుగేందర్ ఆదేశాల మేరకు, ఏఎస్ఐ జాఫర్, టెక్ టీమ్ కానిస్టేబుల్స్ అనిల్, శంకర్, మహిళ కానిస్టేబుల్ సింధు తో పాటు సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు. బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్‌సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, కేసును తీవిళీ చట్టం ప్రకారం నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సి న అవసరం లేదని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు. ఈ సంఘటన ద్వారా పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో, ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో ప్రజలకు అర్థమవుతుందని హాస్పటల్ యాజమాన్యం రోగులు , కోకోలాలుగా అనుకుంటున్నారు.

## స్విమ్మింగ్ పోటీ విజేతలకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఈనెల 5 న డ్రీమర్స్ సిమ్మింగ్ అసోసియేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ల స్థాయి ఈత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పశ్య వెంకట్ రెడ్డి ఎర్రమళ్ళ సైదారావు పచ్చి పాల మల్లికార్జున్ తుడిమల్ల శ్రీధర్ లు పోటీలో పాల్గొని వివిధ విభాగంలలో 3 స్వర్ణం 4 రజితం, 4 కాంస్యం పత కాలతో మొత్తం 11 పతకాలు సాధించి రికార్డు సృష్టించారు. విజేతలకు సోమవారం స్థానిక పద్మశాలీ భవనము లో కొండా స్విమ్మింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో కొండా శ్రీనివాస్ అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి వారిని శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మట్టపల్లి సత్యనారాయణ గెల్లి రంగారావు బాచిమంచి కొండయ్య, గొట్టే వెంకట్రామ య్య,ఆకుల రాము, గండు వీరస్వామి మోహన్ రెడ్డి సుధీర్ రెడ్డి జనార్దన్ రెడ్డి గోపిరెడ్డి అనేక మంది సీనియర్ స్విమ్మింగ్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 7 ప్రభాతవా ర్త**

స్థానికశ్రీపంచముఖఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమల పాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత





**మేళ్ళచెరువు ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** స్థానిక మండల విద్యా కార్యా లయములో మంగళవారం మండల విద్యాధికారిగా షేక్ ఫాతిమాబేగం భాద్యతలను చేపట్టారు. ఈ సందర్భముగా యం.ఇ.ఓ. మాట్లాడుతూ మండలము లోని అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యాభి వృద్ధికి, పాఠశాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనము అందించేందుకు పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు విద్యార్థులకు మంచి విద్యాభోదన అందించేందుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటానని అన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 7 ప్రభాత వార్త.** ఆత్మకూరు ఎం మండలంలో పొలిటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్ర కొమరయ్య అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి 5000 బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ , కోడి మాల యాదగిరి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరుకుడు బిందెల సైదులు కార్యదర్శి గుంతు శ్రీనివాస్ లగ్గాల పురుషోత్తం గౌడ్ సభ్యులు చిన్నం యాదగిరి, చుంచు నాగరాజు, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు వీరస్వామి గౌడ్ నాగుల ఏడుకొండల రావు పాల సంఘం మాజీ చైర్మన్ చుంచు మల్లయ్య ఎలిమినేట్ గోపాల్ లగ్గాల నరహరి ఎలిమినేటి నరేష్ బెజ్జల బోయిన ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడివీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కట్టా శ్రీనివాస్

**గరిడేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ కట్టా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండలంలోని రామచంద్రపురం మల్లయ్య గూడెం గ్రామాలలో పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ సార్ బడిబాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం 21 రకాల వస్తువులతో కూడిన స్కూల్ బ్యాగ్, షూస్, టెక్స్ట్ బుక్స్, నోట్‌బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు మధ్యాహ్న భోజనం, గుడ్డు, రాగిజావతో పాటు ఉదయం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సుధీర్, ఉపాధ్యాయులు దొంతగాని నగేష్, నిమ్మల శ్రీను పాల్గొన్నారు.



# మరో వారం ఆగాల్సిందేనా

**ప్రారంభం గాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**మద్దతు ధర లభించక ఆగమాగం అవుతున్న అన్నదాతలు**

**అందిన కాడికి దోచుకుంటున్న మధ్య దళారీ వ్యాపారులు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతుంది . ఇప్పటికే పంట కోతలు ఉపవందుకున్నాయి కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం ఈ కాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాల్సి ఉండగా, ఈసారి ఆలస్యం కావడం అన్నదాతల్లో అసంతృప్తిని రగిలిస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే రైతులు కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారన్న కళ్లల్లో నిల్వ చేసుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారు. కానీ కేంద్రాలు తెరుచుకోకపోవడంతో ధాన్యం నిల్వ సమస్య మరింత తీవ్రంగా మారింది. వర్షాలు పడే సూచనలు ఉండటంతో తడిసిపోతే నాణ్యత తగ్గిపోతుందనే భయం రైతులను వెంటాడుతోంది.మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులకు ఆ హామీ అమలులో కనిపించడం లేదు. ఫలితంగా మధ్య దళారీ వ్యాపారులు రంగంలోకి దిగిపోయి పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మద్దతు ధర కంటే క్వింటాల్‌కు రూ.300 నుంచి 600 రూపాయల వరకు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను నష్టాల్లోకి నెట్టేస్తున్నారు.జిల్లాలోని అనేక మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. బ్యాంకు రుణాలు, సాగు ఖర్చులు, కుటుంబ అవసరాల కోసం డబ్బు అవసరమవడంతో రైతులు తక్కువ ధరకు అయినా అమ్మకానికి దిగాల్సి వస్తోంది. మద్దతు ధర వస్తేనే మాకు మేలు, కానీ పరిస్థితులు చూస్తే మధ్యవర్తులకే అమ్మకానికి తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా పూర్తిగా సిద్ధం కాలేదని తెలుస్తోంది. కొన్నిచోట్ల గోదాములు సిద్ధంగా లేవు, మరికొన్ని చోట్ల తూకం యంత్రాలు, సిబ్బంది కొరత ఉన్నట్లు సమాచారం. అధికారులు ఏర్పాట్లు పూర్తయ్యాకే కేంద్రాలు ప్రారంభిస్తామని చెబుతున్నప్పటికీ, ఆలస్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు.రైతు సంఘాలు ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాయి. జిల్లాలో వేల టన్నుల ధాన్యం కొనుగోలు కోసం సిద్ధంగా ఉండగా, వ్యవస్థ మాత్రం స్తబ్దుగా ఉండటం విమర్శలకు దారితీస్తోంది.కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తుదిదశలో ఉందని, మరో వారం రోజుల్లో ప్రారంభమవుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,మద్దతు ధరను కచ్చితంగా అమలు చేయాలి అనే డిమాండ్ జిల్లాలో గట్టిగా వినిపిస్తోంది. లేకపోతే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని, మధ్యవర్తుల దోపిడీ మరింత పెరిగే ప్రమాదం ఉందని పలువురు రైతు సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు

**68 మంది ఆరోగ్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ వీక్ రెండవ రోజు కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షత వహించారు.ఆరోగ్యం కోసం




కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సర్టిఫికేషన్ పొందేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రుల స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలను పేద ప్రజలకు అందించాలని సూచించారు.జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 68 మంది ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో సత్కరించారు.జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండటం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, సమతుల ఆహారం, నియమిత వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు .వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీరు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కార్యక్రమ అధికారులు డాక్టర్ యశోద, డాక్టర్ వీణ, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ ఇందిర మణి, ప్రసూతి విభాగం అధిపతి, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి

**పాఠకుల అభిప్రాయంతో అన్ని ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

భువనగిరి పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల సంఖ్య, నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. గ్రంథాలయాలలో కల్పించాల్సిన సదుపాయాలపై గ్రంథాలయ ఛైర్మన్, సెక్రటరీలతో చర్చించారు. పాఠకులకు మరింత అనుకూలంగా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతతో మాట్లాడిన కలెక్టర్, వారు ఏఏ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకున్నారు. అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా పుస్తకాలు కావాలా అని వారి అభిప్రాయాలను సేకరించారు.గ్రంథాలయంలోని పుస్తకాల పరిస్థితిని పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, సెక్రటరీ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సన్ రైజ్ కోచింగ్ సెంటర్" ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్.

*దేవరకొండ, ఏప్రిల్ 07,ప్రభాత వార్త :*

దేవరకొండ పట్టణం డిండి రోడ్డు పాత కవిత కాలేజ్ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ని ప్రారంభిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంత మంచి సౌకర్యం కలిగిస్తున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలుపుతూ ఈ యొక్క కోచింగ్ సెంటర్లో నవోదయ విద్యాలయం,స్టేట్ సైనిక్ స్కూల్,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్,రాష్ట్రీయ మిలిటరీ స్కూల్,గురుకుల పాఠశాల,ఏకలవ్య పాఠశాల వంటి పోటీ పరీక్షలకు రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్,డే స్కాలర్ సౌకర్యాలతో, నవోదయ పూర్వ విద్యార్థులచే నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నేనావత్ బాలు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

**ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**జిల్లాలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

*సూర్యాపేట, ఏప్రిల్ 07 , ప్రభాతవార్త :*

జిల్లాలో వేసవిలో త్రాగు నీరు ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం వి సి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఒలు, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులతో వివిధ శాఖల పనితీరు, చేపట్టవలసిన పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కు అధికారులు రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 280 పి పి సి సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, వీటిలో దాదాపు అన్ని సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలకు సూచిస్తూ, ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని టీపీ సెంటర్లలో సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనుల గురించి మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సరాసరి 100 మంది కూలీలతో పనిచేయించాలని . ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల అందరికీ ఫేస్ ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలి. నర్సరీలల్లో 100!! జర్మినేషన్ వుండేలా చూడాలని. నర్సరీలకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, అన్నీ రకాల రిజిస్టర్లు నిర్వహించాలని ఉపాధి హామీనందు అన్నీ పనులు యుక్తదార పోర్టల్ నందు చేయవలెనని, ముఖ్యంగా నీటి సంరక్షణ పనులు గుర్తించాలి అని ఆదేశించారు.జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు అలాగే ఎఫ్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని, బి ఎల్ ఓ వెరిఫై చేసి మ్యాపింగ్ ప్రోగ్రాం చేయాలని, బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని, ఫారం పెండెన్సీ పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్ఓ మోహన్ బాబు, సిపిఓ కిషన్, డిపిఒ యాదగిరి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 6 ప్రభాతవార్త.



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఫేస్ టూ కింద ఆత్మకూరు ఎం లో ఉచిత ఎన్సిడి స్క్రీనింగ్ క్యాంపు ను పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తున్నట్లు సర్పంచ్ బి ను ధనలక్ష్మి చందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నాడు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీపీ షుగర్ స్క్రీనింగ్ క్యాంపును అనుభవిజ్ఞులైన ప్రభుత్వ డాక్టర్లచే నిర్వహించడం జరిగిందన్న ఆమె అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫేస్ టు కార్యక్రమంలో ఎన్సిడి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు .గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బీపీ షుగర్ పరీక్షలను రెండు వందల మందికి నిర్వహించినట్లు పేర్కొన్నారు .గ్రామ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పి హెచ్ సి వైద్యాధికారి అమరావతి, సి హెచ్ ఓ రాకేష్ సింగ్, ఎం అజీజ్, మరియ కాలమ్మ, మమత, ఆశా వర్కర్లు, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ గ్రామ కార్యదర్శి ఆంబోజు శేఖర్ వార్డ్ మెంబర్లు లోడి శ్రీను,బూడిద శేఖర్, ఎలగందుల సైదులు, గడ్డం సతీష్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

కట్టంగూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని సాందీపని పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రంలో టెన్త్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో పున్నంరాజు సుధాకర్ సౌమ్య దంపతుల సహకారంతో 250 మజ్జిగ ప్యాకెట్లను మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో శరీరంలో నీటిలోపము లేకుండా ఉండేందుకు మజ్జిగ వంటి పానీయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డి పల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్ , గోషిక ఉమాపతి, మంగదుడ్ల శ్రీనివాసు, బొడ్డుపల్లి వెంకన్న, మన్నెం అంజయ్య ఉన్నారు.

## గురుకుల ఫలితాల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త



ఏప్రిల్ 07 నకిరేకల్ నియోజకవర్గంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని మంగళవారం నార్కట్పల్లిలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ రాష్ట్ర కార్యదర్శి (భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్) డా. మంచాల వరలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల తొలి విడత ఫలితాల్లో సీట్లు సాధించిన విద్యార్థులు సూర్య తిరుమల, తారక్ రామ్లను ఆమె అభినందించి ఆశీర్వదించారు.విద్యార్థుల విజయానికి తోడ్పడిన బహదూర్‌పురం తిరుపతి పరమేశ్వరి, యాకత్‌పురం శైలజ గౌడ్ (ఇన్‌చార్జ్‌లు)లను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నేస్తం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. టీజీ లింగం గౌడ్ పాల్గొని, సంస్థ కార్యకలాపాలను వివరించారు. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తూ నేస్తం సంస్థ చేస్తున్న సేవలను ఆమె అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

గుండాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



గుండాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నూనెగూడెం గ్రామ ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో కలిసి వరి ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట కోతలు పూర్తై 15 రోజులు గడిచినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఆలస్యం చేయడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రైతులు ప్రైవేటు వ్యాపారుల చేతిలో నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాతావరణ శాఖ ఈ వారంలో వర్షాలు పడే అవకాశం ఉందని, డబుల్ తుఫాన్ ముప్పు ఉన్నట్లు సూచనలు ఉన్న నేపథ్యంలో రైతులు మరింత భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే నూనెగూడెం కేంద్రంలో సుమారు 20 మంది రైతులు ఐదు వేల బస్తాల వరి ధాన్యాన్ని రాశులుగా పోసి, పదిరోజులుగా మద్దతు ధర కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు. మండలానికి తగిన రైస్ మిల్లును కేటాయించడంతో పాటు కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ప్యాడీ క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ పట్టాలను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, గుండాల మండల ఏపిఎం వెంకటేశ్వర్లును రైతులు సంప్రదించగా, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూనెగూడెం గ్రామ మాజీ ఉప సర్పంచ్ గన్న మాధవరెడ్డి, వార్డు సభ్యుడు తూనం సతీష్, రైతులు కందె మల్లయ్య, గన్న మల్లారెడ్డి, కప్పరి దయాకర్ రెడ్డి, మలిపెద్ది సాయిప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగపూర్‌లో ఆధ్యాత్మిక సందడి..

### శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం రంగపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 41వ రోజు ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠ అనంతరం నిర్వహిస్తున్న 41వ రోజు వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండటంతో, ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని స్వామివారికి పూజలు సమర్పించి ప్రాంత ప్రజల శ్రేయస్సు, సమృద్ధి కోసం ప్రార్థించారు. ఎమ్మెల్యే రాకతో రంగపూర్ గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామస్థులు డప్పు డోలు వాయిద్యాలతో, పూలహారాలతో ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు హారతులు ఇచ్చి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం అందించారు. యువకులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పరిసర గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం సందర్భంగా అన్నదానం నిర్వహించగా, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యతతో నిర్మించిన ఈ ఆలయం గ్రామ అభివృద్ధికి ప్రతీకగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07



నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మే 1న నిర్వహించ నున్నట్లు ఆలయ భక్త బృందం సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు ఆలయ పునః నిర్మాణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు పూజా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఆలయ ధర్మకర్త యాద వెంకన్న దంపతులు, గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్, గ్రామ పెద్దలు, తదితరులు ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు అందరు సహకరించాలని. ఈ కార్యక్రమంలో పసునూరి దయాకర్, పసునూరి శ్రీనివాసులు, పసునూరి రమేష్, దోసపాటి ప్రసాద్, దోసపాటి విష్ణు, సట్టు సత్తయ్య, ఐతరాజ్ యాదయ్య, రమేష్, పుల్లెంల అచ్చాలు, పుల్లెంల శ్రీనివాస్, రాధారావు బిక్షపతి, ఇదుకుళ్ళ బిక్షమయ్య, వడ్డగోని రామలింగం, మేడ బోయిన శ్రీను, పసునూరి సంపత్ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. 25వ వార్డుకు చెందిన ముత్తినేని శంకర్ కు మంజూరు అయిన 32 వేల సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, నాగమల్లయ్య, దీప సైదిరెడ్డి, యశ్వంత్, శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలి

**మాడ్గులపల్లి,ఏప్రిల్ 07 ప్రభాత వార్త** రైతులు యాసంగి పంట కొనుగోలు కోసం, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలని, గుర్రప్ప గూడెం గ్రామంలో, మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డీఆర్డిఓ పి డి శేఖర్ రెడ్డి. వారి వెంట ఎమ్మార్వో సరోజ పావని, ఆర్ ఐ శ్యామ్, ఏపీఎం మధుసుదన్, గ్రామ సర్పంచ్ పందిరి మారయ్య, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగు జానకి రెడ్డి,సీసీ రమణయ్య,వీఓఏ మంజుల,లలిత తదితరులున్నారు.

